17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 23 నవంబర్ 2024 | పేజీలు 14




శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ భూములపై విచారణ 02 పేజీలో

## పరిశోధనలు, సేవలలో సత్యసాయి విశ్వవిద్యాలయం పనితీరు అమోఘం

- యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ సేతు రామన్ పంచనాథన్ 04 పేజీలో






## గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా నూతన కమిటీ ఎంపిక



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కమిటీని సోమవారం ఎంపిక చేశారు. చైర్మన్గా ఎన్నుకున్నారు మధు నాయక్ ,ప్రధాన కార్యదర్శిలుగా మయుద్దీ. దివాకర్ ( ప్రధాన కార్యదర్శి అనంతపురం జిల్లా).పద్మనాభం ఆర్టీసీ అసోసియేషన్ నాయకులు జీవై పద్మనాభం. ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లాలోని గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కమిటీని స్థానిక ఆఫీసు భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గరికపాటి బ్రహ్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జానీ భాష జాయింట్ సెక్రటరీ రాఘవేంద్ర లింగుట్ల, వి.ఓబులేసు అనంతపురము జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో రెగ్యులట్ వీఆర్ఏలతో పాటు రిక్రూట్ మెంట్ వీఆర్ఏలను ని కూడా కలుపుకొని ఎన్నికలు నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా గంగాధర్ , జిల్లా ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్ , జిల్లా సహ అధ్యక్షులు , కాంత రాజు, జిల్లా ఉప అధ్యక్షులు గా సుబ్రమణ్యం , ఆంజనేయులు , మారుతి ప్రసాద్, కేశవ ప్రసాద్. నరసింహులు జిల్లా ట్రెజరర్ గా సుదర్శన్ రెడ్డి .జిల్లా జాయింట్ సెక్రటరీగా అశ్విని రెడ్డెప్ప , మణి పద్మ , రమణ , చంద్ర శేఖర్, కార్యవర్గ సభ్యులు మల్లికాజుర్జున రెడ్డీ .బ్రహ్మనంద రెడ్డి చిన్ననాగప్ప,అంజినేయులు ప్రభావతి పోతులయ్య . బాబు పాపయ్య , ఎన్నికైన వారిని రాష్ట్ర నాయకత్వానికి అంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ , ఎపీజేఏసీ- అమరావతి సంఘాల పక్షాన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ భూములపై విచారణ

**- దేవాదాయ సహాయ కమిషనర్ ఆదిశేష నాయుడు క్షేత్రస్థాయిలో విచారణ**

**- అందుబాటులో లేని ఈవో దుర్గాప్రసాద్ పై ఆగ్రహం**



యాడికి, మేజర్ న్యూస : మండల కేంద్రం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణం నందు శుక్రవారం దేవాదాయ సహాయ కమిషనర్ ఆదిశేష నాయుడు అర్చకులు, స్థానికులతో సమావేశం ఏర్పాటు చేసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ భూములపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ భూములు దాదాపు 336 ఎకరాలు ఉన్నట్లు, 1969 రికార్డులను అనుసరించి 251.19 ఎకరాలు స్వామి వారికి ఉన్నట్లు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. సర్వే నంబర్ 291 వీరన్నపల్లి గ్రామంలో 31.90 ఎకరాలు, తిరునాంపల్లి గ్రామం నందు 11.20 ఎకరాలు, స్వామివారి సేవలో ఉన్న అర్చకుల కొరకు 49 ఎకరాలు అధికారికంగా, అయితే ప్రస్తుతం అర్చకులు 13 ఎకరాలు అనుభవంలో ఉన్నట్లు వారు పేర్కొన్నారు. 1991 సంవత్సరం నందు యాడికి లోని రాఘవేంద్ర కాలనీ, వెంగమ నాయుడు కాలనీ తదితర కాలనీలకు 151 ఎకరాలు విక్రయించినట్లు, వాటి సొమ్ముతో స్వామివారి వివిధ సేవలకు వినియోగిస్తున్నట్లు , వివిధ ఆభరణాలు కూడా స్వామివారికి ఉన్నట్లు, ఓ భక్తుడు స్వామి వారి కొరకు ఓ ఇంటిని నిర్మించినట్లు కూడా తమ విచారణలో తేలిందని ఆయన తెలిపారు. తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత రెడ్డి ఆదేశానుసారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ భూముల విచారణకు తాము విచ్చేసినట్లు ఆయన తెలిపారు. అయితే దేవాదాయ ఈవో దుర్గాప్రసాద్ అందుబాటు లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొంబాయి రమేష్ నాయుడు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో 33/11కెవి లేపాక్షి సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమ్మత్తుల కారణంగా ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 02,00వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగును లేపాక్షి సబ్ స్టేషన్ పరిధిలో కొన్ని గ్రామాలో చోళ సముద్రం, బసవన్నపల్లి, నాయన పల్లి, కుర్లపల్లి,లేపాక్షి, నవోదయ, కంచసముద్రం, బింగిపల్లి పీడర్స్ నందు నేడు విద్యుత్ సరఫరా అంతరాయం ఉండునని కావున పైన పేర్కొన్న ప్రాంతాల్లో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్ డి వెంకటేశులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులకు విత్తన వేరుశనగ కాయలు పంపిణీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రబి సీజన్ లో సబ్సిడీ వేరుశనగ కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని, మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారిని భారతి తెలిపారు. బోరు కింద పంట సాగు చేసే రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, మొబైల్ తీసుకుని వెళ్లాలని 30 కేజీల బస్తా ధర 1728 రూపాయలు గా నిర్ణయించారు. రైతన్నలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయ అధికారి భారతి తెలిపారు.

## వైఎస్ జగన్పై అసభ్య పోస్టులుపెడితే ప్రైవేట్ కేసులకు వెనుకాడం

**- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన పోస్టింగ్స్ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని... లేదంటే ప్రైవేట్ కేసులు వేయడానికి వెనుకాడమని అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. సోషల్ మీడియా లో చేసిన పోస్టులపై అనంతపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైసీపీ లీగల్ సెల్ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. నారా లోకేష్, వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడుకు చెందిన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాల నుంచి చేసిన పోస్టులను సీఐ శ్రీకాంత్ యాదవ్‌కు అనంత వెంకటరామిరెడ్డి వివరించారు. సదరు ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జగన్‌పై చేసిన మార్ఫింగ్ పోస్టులు తమ మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయన్నారు. ప్రస్తుతం మంత్రులుగా ఉన్న లోకేష్, అచ్చెన్నాయుడు, అనిత, స్పీకర్ అయ్యన్నపాత్రుడుపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు రిజిస్టర్ చేసి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. నారా లోకేష్ ఆఫీస్‌లోనే ఈ పోస్టింగ్స్‌లు తయారు చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఎవరైనా సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసిన పోస్టులు చేస్తే చర్యలు తీసుకుంటామని చంద్రబాబు చెబుతున్నారని, కానీ అవి మాటలకే పరిమితం అవుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు ఉమాపతి మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై పెట్టిన అసభ్యపోస్టింగ్స్‌పై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కేసు రిజిస్టర్ చేయని పక్షంలో న్యాయపరంగా కోర్టును ఆశ్రయించి కేసు రిజిస్టర్ అయ్యేలా చూస్తామని తెలిపారు.

### శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు..

## రాష్ట్ర గవర్నర్ పర్యటన సందర్భంగా పకడ్బందీ భద్రత ఏర్పాట్లు

**- సమయస్ఫూర్తితో వ్యవహరించి వేడుకలు విజయవంతం చేయండి**

**- అన్ని సెక్టార్ ఇంచార్చ్ పోలీసు అధికారులకు బ్రీఫింగ్ చేసిన జిల్లా ఎస్పీ వి. రత్న**




**పుట్టపర్తి క్రైమ్. మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తో పాటు పలువురు ప్రముఖుల హాజరు కానుండగా జిల్లా ఎస్పీ వి. రత్న ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన నిమిత్తంశుక్రవారం పుట్టపర్తి లోని సాయి అరామంలో సత్యసాయి జిల్లాతో పాటు అనంతపురం, తిరుపతి ,చిత్తూరు జిల్లాల నుండి బందోబస్తుకు విచ్చేసిన డీఎస్పీ , సిఐ, ఎస్సై లు, పోలీస్ సిబ్బందికి కు బందోబస్తు పై ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. సెక్టర్ ఇంచార్జ్ అధికారులకు బ్రీఫింగ్ చేసి పలు సూచనలు, సలహాలు జాగ్రతల గురించి తెలియజేశారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి , పకడ్బందీ భద్రతో విధులు నిర్వహించాలన్నారు. కేటాయించిన విధులలో పూర్తి బాధ్యతలతో విధులు నిర్వహించాలనీ ఆదేశించారు. గవర్నర్ బెంగుళూరు నుండి పుట్టపర్తికి రోడ్డు మార్గం ద్వారా రానున్నడంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ పై దృష్టి పెట్టి ఎటువంటి సమస్య లు తలెత్తకుండా పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలను క్రమబద్ధీకరణ వరసలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పుట్టపర్తి టౌన్ లోని ప్రధానమైన ప్రాంతాలు లో తగు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, సెక్టర్ ఇంచార్జ్ అధికారులు, రూట్ బందోబస్తు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. అంతేగాక దేశ విదేశాల నుండి ఎంతోమంది భక్తులు పాల్గొంటున్న సందర్భంగా చైన్ స్నాచింగ్ పిట్ ప్యాకెట్స్, జరగకుండా ప్రత్యేక పోలీస్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది సత్య సాయి సేవాదళ్ సభ్యులుతో కలిసి సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. వేడుకలు ముగిసిన అనంతరం గవర్నర్ వెళ్లే వరకు పోలీస్ అధికారులకు తమకు కేటాయించిన పాయింట్లలో పూర్తి బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్‌బిఎస్ఐ ప్రదీప్ కుమార్, సిఐలు ఎస్సైలు, డీఎస్పీలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పటిష్ట భద్రత ఏర్పాట్లు :** బాబా జయంతి వేడుకలతో పాటు గవర్నర్ పర్యటన సందర్భంగా డీఎస్పీలు 6, సిఐలు 23, ఎస్సైలు 48, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుల్ 171, పోలీసులు 300, మహిళా పోలీసులు 26, హొంగార్డ్స్ 170మంది అదేవిధంగా స్పెషల్ పార్టీ, ఏఆర్ బలగాలు ఏర్పాటు చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన ఇంటిపెద్ద కురబ పోతలయ్య కుటుంబానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. శుక్రవారం ఆయన కురుబ పోతులయ్య ఇంటికి టిడిపి నాయకులను పంపించి వారి ద్వారా రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద టీడీపీ కార్యకర్తలా కుటుంబలకి ఆర్థికంగాఅండగా నిలుస్తున్న కాటప్పగారి రామలింగారెడ్డి కి కుటుంబ సభ్యులు, గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోలె అక్కులప్ప, మధుసూదన్ గౌడ్, ఉపసర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, బండి యల్లప్ప,బండి వెంకటరాముడు, బుల్లె అక్కులప్ప, బండి ఉజ్జినప్ప, ఆర్. కుళ్లాయప్ప,చంద్ర,చిన్న, వడ్డే గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీలకు ఉపాధి పనులు కల్పించాలి

**- డ్వామా పీడీ సలీం భాష**



**కూడేరు, మేజర్ న్యూస్ :** డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం బాషా శుక్రవారం కూడేరు ఉపాధి హామీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. కూడేరు మండలంలో ఉపాధి పని దినాలు చాలా తక్కువగా ఉన్నాయని ఎందుకు మీరు పని కల్పించడం లేదు అని ఏపీవో తులసి ప్రసాద్ ను ప్రశ్నించాడు. టెక్నికల్ అసిస్టెంట్ అయినా లక్ష్మీనారాయణ, సుగుణ, రవి, ల మీద ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎస్సీ, ఎస్టీలకు వంద రోజులు పని దినాలు కల్పించాలని, లేబర్ తక్కువగా ఉన్న పంచాయతీలలో లేబర్ పెంచాలని, వ్యక్తిగత సోప్ పిట్లు, హార్టికల్చర్ రైతుల పొలాలలో ఫారం పాండు, డక్ అవుట్ పాండ్లు,రూప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, కమ్యూనిటీ సోప్ పిట్స్, స్టాగర్డ్ ట్రెంచెస్,పనులలో పురోగతి సాధించాలని ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు. అనంతరం సచివాలయం పక్కన ఉన్న రూప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సలీం భాష, ఏపీడి శైలజ, ఎంపీడీవో కుళ్లాయి స్వామి, ఏపీఓ తులసి ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు లక్ష్మీనారాయణ, సుగుణ, రవి పాల్గొన్నారు.

## రాకెట్ల తండాలో సికెల్ సెల్ అనీమియా సర్వే



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాకెట్ల తండాలో సికిల్ సెల్ అనీమి యా గుర్తించేందుకు సర్వే నిర్వ హించినట్లు ఆరోగ్య విద్యా బోధ కులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం రాకెట్ల తండాలో ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ రక్తసంబంధం రుగ్మత వంశపారంపర్యంగా సంక్రమిస్తుందని తెలిపారు. ప్రతి ఇంటినీ సందర్శించి 40 ఏళ్లలోపు ఉన్న ప్రజలందరికీ రక్తపరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సికెల్ సెల్ అనీమియా సర్వేలు సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్ శేఖర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆరోగ్య సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి, ఎం ఎల్ హెచ్ పి భవాని, భారతి, నాగ సురేఖ, హెబ్సిబా తదితరులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

**- డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషను జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను నమోదైన కేసులను పరిశీలించి సిఐ ఉమాబాయిని అడిగి తెలుసుకున్నారు. కనేకల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెల్ట్ షాపులు నాన్ డ్యూటీ పర్మిట్ లిక్కర్ కల్తీకల్లు పై ప్రత్యేక నిఘా ఉంచాలని తగు సూచనలు చేశారు. అరెస్ట్ అయిన ముద్దాయిలను సంబంధిత తహాశీల్దార్ వద్ద హాజరపరిచి బైండెవరు చేయవలెనని సూచించారు అలాగే గ్రామాలలో బీటు డ్యూటీలు వేయించి ఎక్సేంజ్ నేరాలు లేకుండా అరికట్టాలని సిబ్బందికి సూచించారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించండి

**- ఎంపీడీవో లక్ష్మీనారాయణ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** విధులకు సక్రమం గా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండి వారు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ లక్ష్మీనారాయణ సూచించారు. మండల పరిధిలోని నరసాపురం, గుండ్లపల్లి సచివా లయాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ ప్రతిరోజు క్రమం తప్పకుండా సకాలంలో విధులకు హాజరై ప్రజలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు సచివాలయ సిబ్బంది విధులకు గైర్హాజరైతే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిఎల్‌డిఓ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ సమీక్ష సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శుక్రవారం డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి (డిఎల్‌డిఓ) గుంతకల్లు పి విజయలక్ష్మి గృహ నిర్మాణ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. క్షేత్ర స్థాయిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఆమెనిటీస్, వర్క్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు లబ్దిదారులు కి అవగాహన కల్పించి రోజువారీ లక్ష్యాలు ని సాధించాలని, ఎం.పి.డి ఓ లు మరియు మున్సిపల్ కమిషనర్లు లబ్ధిదారుల తో హౌసింగ్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. లబ్ధిదారులకు ఆర్థిక సమస్యలు ఉంటె వారికి వెలుగు, మెప్మా శాఖల శాఖ అధికారులతో కలిసి రూ.35,000లు ఎస్‌హెచ్‌జి ద్వారా ఇప్పించి లక్ష్యాలను సాధించాలని తెలియజేసారు. ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలని సాధించాలని, అందరు కలిసి క్రుషి చేసి ప్రగతి సాధించాలని గుంతకల్ డివిజన్ నందు అన్ని మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లుకి దిశ నిర్ధేశం చేయటం జరిగింది. ఈ సమావేశంలో గుంతకల్లు సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాషావలి, యాడికి మండలం ఎంపీడీఓ వీర్రాజు మరియు అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

### బాక్సింగ్‌లో చత్తా

## చాటిన సేవాఘడ్ విద్యార్థి



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఈ నేల 19వ నుండి 20వ తేది వరకు మచిలీపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ క్రీడాల్లో రెండవ స్థానం సాదించాడు. మండలంలోని గొందిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు బాగ్యలక్ష్మి దంపతులకు చెందిన జశ్వంత్ సెవాఘడ్ గిరిజన పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారన్నారు. కాగా మచిలీపట్నం లో రాష్ట్ర స్థాయిబాక్సింగ్ క్రీడల్లో రెండవ స్థానం సాదించి పీఈటీ విజయకుమార్ నాయక్ నేతృత్వంలో పాఠశాల కువచ్చిన విద్యార్థి జశ్వంత్ కు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఫయాజ్, కోచ్ పెద్దక్క, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలలో సత్తా చాటిన పురం విద్యార్థులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్:** హరిద్వార్ లో జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలలో హిందూపురం విద్యార్థులు సత్తా చాటించారు. నవంబర్ 18 నుంచి 20 వరకు ఉత్తరాఖండ్ హరిద్వార్ లో జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలకు పట్టణంలోని గ్రాప్లింగ్ ఇన్స్ట్రక్టర్ ఎం చరణ్ రాజ్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఎమ్ సి హితేష్ దత్త, శ్రీ చరణ్, అర్షద్ అనే 3మంది విద్యార్థులలో ఎమ్.సి హితేష్ దత్త తృతీయ స్థానం పొందాడు. రెస్లింగ్ కోచ్ లు ఆర్కే రమేష్, ఎం చరణ్ రాజు, రెఫరీ ఉసామా ఖాన్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల పట్టణ ప్రముఖులు గ్రాప్లింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు భారీ స్పందన



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కనేకల్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు మల్లయ్య చౌదరి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గుమ్మడి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. మండలంలో సుమారుగా 4వేల సాధారణ సభ్యత్వములు చేశామని మల్లయ్య చౌదరి తెలిపారు. నరేంద్ర మోడీకి మద్దతుగా స్వచ్ఛందంగా సభ్యత్వము ఆన్లైన్ ద్వారా ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా మండలంలో 25 మంది సభ్యత్వము 100 రూపాయలు చెల్లించి రసీదు తీసుకున్నారని తెలిపారు. బిజెపి సారథ్యంలో నరేంద్ర మోడీ పరిపాలన దేశసేవ చూసి బిజెపి పార్టీకి మొగ్గు చూపుతున్నారని అన్నారు.

### విద్యుత్ ఒప్పందాలపై

## ఉన్నత స్థాయి విచారణ జరపాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డి జగదీష్**




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ కొనుగోలులో జరిగిన అవినీతి ఒప్పందాలపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డి జగదీష్ డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్‌ను అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధిక ధరలకు రూ.1750కోట్లకు ఆదాని సంస్థతో కొనుగోలు చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని విదేశీ దర్యాప్తు సంస్థ జగన్ మోహన్ రెడ్డి అవినీతిని బట్టబయలు చేసిందని తెలిపారు. కేంద్ర సిబిఐ దర్యాప్తు సంస్థ ఎందుకు ఉపేక్షిస్తుందన్నారు. వెంటనే జగన్ మోహన్ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆదాని సంస్థతో అవినీతి ఒప్పందలపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని కోరారు. అదే విధంగా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన టీడీపీ అధికారంలోకి వచ్చి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ తయారీ

**-ప్రఖ్యాత శిల్పకారుడు యోగిరాజ్‌కు అప్పగింత**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలో గాంధీ సర్కిల్ ఎదురుగా నిర్మిస్తు శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవాలయంలో స్వామి వార్ల మూలవిరాట్ అత్యంత సుందరంగా తయారు చేసే బాధ్యతను అయోధ్యలో శ్రీ బాలరాముడి విగ్రహాన్ని తయారుచేసిన ప్రఖ్యాత శిల్పాకారుడు అరుణ్ యోగిరాజ్ కి మైసూర్ లో శుక్రవారం అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు జెఇ వెంకటస్వామి, రాఘవేంద్ర, నిమ్మకాయల రాము, రఘునాథ్, సుధాకర్, నెట్టప్ప, సూర్యనారాయణ, నవీన్, నారాయణ, మైసూర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మనూరు శ్రీనివాసులుకు జన్మదిన శుభాకాంక్షలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా శుక్రవారం గుమ్మనూరు శ్రీనివాసులుని, గుమ్మనూరు నారాయణస్వామిని టిడిపి రాష్ట్ర లీడర్ సెల్ బిఎస్ కృష్ణారెడ్డి కలిసి నెట్టికంటి ఆంజనేయస్వామి ఆశీస్సులు, మరియు అయ్యప్ప దీవెనలు నిండుగా ఉండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.






# నో ప్లాస్టిక్.. జై బట్ట సంచులు..

- రూ, 10 లక్షల వ్యయంతో సంచుల పంపిణీకి సర్వం సిద్ధం
- తోపుడు బండ్లు కాయగురల దుకాణాలే టార్గెట్
- ఈ వారంలోనే తొలి విడత పంపిణీకి 10వేల సంచులు
- డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ మరో ముందడుగు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రజలకు జీవాలకు అనారోగ్యానికి గురి చేస్తూ ప్రాణాలను కబళిస్తున్న ప్లాస్టిక్ నియంత్రణే లక్ష్యంగా డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ మరో అడుగు ముందుకు వేశారు. మొట్టమొదట అనంతపురం నగర కేంద్రమే తన లక్ష్యంగా రూ, పది లక్షల వ్యయంతో బట్ట సంచుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ప్రజలకు పిలుపునిస్తూ నో ప్లాస్టిక్ ఓన్లీ బట్ట సంచులు విక్రయిద్దాం వినియోగిద్దాం అంటూ తోపుడు బండ్లు కాయగూరల దుకాణాలను టార్గెట్ చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం లో భాగంగానే ఈ వారంలోనే తొలి విడత పంపిణీకి దాదాపు పదివేల బట్ట సంచులను పంపిణీ చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఎవరి వద్ద అయితే ప్లాస్టిక్ కవర్లు ఉంటాయో వాటిని తామే తీసుకొని అందుకు బదులుగా బట్ట సంచులను వారికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఇది ఒక బృహత్తర కార్యక్రమం గా భావిస్తూ పలువురు విద్యార్థులను, నగర ప్రముఖులను, గ్రీన్ ఆర్మీ సభ్యులు కలుపుకొని వెళ్లి మార్పుకు తమ వంతు కృషి చేస్తామని అంటున్నారు.

# 24న ఎన్టిఆర్ సినీ వజ్రోత్సవ సంరంభం..

## - అనంతలో అపూర్వ స్వరనీరాజనం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, నటరత్న పద్మశ్రీ నందమూరి తారకరామారావు 75వ వసంతాల సినీ వైభవాన్ని పురస్కరించుకుని నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక లలిత కళాపరిషత్ సౌజన్యంతో నవంబర్ 24న అనంతపురము లలిత కళాపరిషత్ ప్రాంగణంలో ఎన్.టి.ఆర్. వెండితెర వజ్రోత్సవ సంరంభాన్ని నిర్వహించనున్నారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక, తెలుగుదనానికి చిరునామా కోట్లాది ప్రజల గుండెల్లో ఆరాధ్యదైవంగా సుస్థిర స్థానం సంపాదించుకున్న ఎన్.టి.ఆర్. 1949వ సంవత్సరం నవంబర్ 24న మన దేశం చిత్రంలో తన సినీ రంగ ప్రవేశంతో ప్రస్థానాన్ని ప్రారంభించి, 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహానటుడిని స్మరిస్తూ ఎన్.టి.ఆర్. చలనచిత్ర గీతాల స్వర నీరాజనాన్ని అనంత నగర ప్రజలకు అందించనున్నారు. కార్యక్రమంలో అనంత కళాకారులు, నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో ప్రముఖ గాయనీగాయకులు తమ పాటలతో అలరించేందుకు భాగస్వాములవుతున్నారు. ఈ స్వరనీరాజన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా లలిత కళాపరిషత్ కార్యదర్శి జి. పద్మజ, గౌరవ అతిథులుగా సీనియర్ గాయకులు పాలసముద్రం నాగరాజు, ఆచార్య సుధాకర్ బాబు, పలు కళా సంస్థలకు చెందిన ప్రతినిధులు, గాయనీ గాయకులు బాలమురళీ, రామాంజి, మౌళి, ఘంటసాల ఆరాధకులు జి.వి. రామయ్య, గాయనీమణులు శ్రీదేవి, విజయలక్ష్మి, బృందా, పద్మజ, జ్యోతి, పగడాల లక్ష్మి తమ పాటలతో అలరిస్తారు. ఈ బృహత్తర కార్యక్రమంలో అనంత నగర ప్రజలు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పర్యావరణ పరిరక్షణలో మహిళల పాత్ర మరువలేనిది

## ఆసియా మేయర్ల సదస్సులో అనంత మేయర్ మహమ్మద్ వసీం సలీం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడటంలో మహిళల పాత్ర ఎంతో ఉందని అనంతపురం నగరం మేయర్ మహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు. ఇరాన్ లోని కొర్రమాబాదులో జరుగుతున్నటువంటి ఆసియా మేయర్ల అంతర్జాతీయ సదస్సులో పర్యావరణం పరిరక్షణ బి మహిళలు సాధికారత అనే అంశం మీద అనంతపురం మేయర్ వసీం కు మాట్లాడే అవకాశం ఇచ్చారు. మేయర్ ప్రసంగిస్తూ మొదటిరోజు పట్టణ ఆరోగ్యం మీద అవకాశం లభించడం రెండో రోజు కూడా పర్యావరణ పరిరక్షణ మీద మాట్లాడే అవకాశం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం గురించి ఇరాన్ దేశంలో చెప్పే అవకాశం దక్కడానికి జగన్మోహన్ రెడ్డి గారు అనంత వెంకట్రామిరెడ్డి గారి ప్రోత్సాహంతోనే నాకు దక్కిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ౧ మహిళలకు రాజకీయంగాను, చట్టసభల్లోనూ ఎన్నో అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. నాలుగు నెలల క్రితమే రష్యాలో జరిగినటువంటి బ్రిక్స్ మేయర్ల సదస్సులో కూడా పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్నటువంటి నేషన్స్ పార్కులో భారతదేశ తరపున మొక్కను నాటే అవకాశం కలిగించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వివిధ దేశాల నుంచి శ్రీలంక, రష్యా, మలేషియా, ఫిలిప్పీన్స్, టర్కీ, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చినటువంటి ప్రతినిధులతో కలవడం వల్ల కొత్త విషయాలు అవగాహన చేసుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఆయా దేశాల్లో చేపట్టినటువంటి కార్యక్రమాలు అనంతపురంలో చేపట్టినటువంటి కార్యక్రమాలు గురించి పరస్పరం చర్చించుకోవడమైనది అన్నారు.

# పరిశోధనలు, సేవలలో సత్యసాయి విశ్వవిద్యాలయం పనితీరు అమోఘం

## - యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ సేతు రామన్ పంచనాథన్




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు పరిశోధనలతో పాటు సేవలు నేర్పించడంలో అధ్యాపకులు ప్రదర్శిస్తున్న తీరు అమోఘం అని యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సేతురామన్ పంచనాథన్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి బాబా 99 వ జయంతి వేడుకలలో భాగంగా శుక్రవారం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ 43వ కాన్వికేషన్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ సేతురామన్ పంచనాథన్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు ప్రపంచ స్థాయి గుర్తింపుని తెచ్చిపెడుతున్నాయని, విద్యార్థులు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. సత్యసాయి విశ్వవిద్యాలయంలో 463 మంది విద్యార్థులు వారి డిగ్రీలలో ప్రవేశం పొందగా వారిలో 22 మందికి బంగారు పథకాలు, 14 మందికి పీహెచ్డీలను శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయం ఛాన్సర్ చక్రవర్తి తో పాటు, వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ రాఘవేంద్ర ప్రసాద్ అందజేశారు. అంతకు మునుపు యజుర్వేదం మందిరం నుండి పూర్ణచంద్ర ఆడిటోరియం కు శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయం కార్యనిర్వాహకులు, కౌన్సిల్ ప్రముఖులతో కూడిన ఊరేగింపు వేడుక జరిగింది. వ్యవస్థాపక ఛాన్సర్ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గతంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను వినిపించారు. వైస్ ఛాన్సర్ రాఘవేంద్ర ప్రసాద్ విశ్వవిద్యాలయం యొక్క పురోగతిని ప్రదర్శిస్తూ వార్షిక నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ప్రమాణ స్వీకారం..

## - ఆర్టీసీ సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తాం... - సోషల్ ఇంజనీరింగ్ టిడిపితోనే సాధ్యం...





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ కడప రీజినల్ చైర్మన్ గా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూల నాగరాజు శుక్రవారం స్థానిక అనంతపురం ఆర్టీసీ డిపో లోని ఆయన చాంబర్ లో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు తీసుకున్న పూల నాగరాజు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. రీజినల్ పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు డ్రైవర్లు కండక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని పూల నాగరాజు పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని.. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగం కల్పించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సముచిత స్థానం లభిస్తుందని పూల నాగరాజు పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో మడకశిర, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యేలు ఈరన్న, జితేందర్ గౌడ్, టీడీపీ నాయకులు ఉన్నం మారుతీ చౌదరి, మాజీ మేయర్ మదమంచి స్వరూప, మాజీ జెడ్పీటీసీలు గాండ్ల విశాలాక్షి, మేకల వేణుగోపాల్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ, వడ్డే సిమెంట్ పోలన్న, జెరిపిటి కృష్ణమూర్తి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన నల్లచెరువు మాజీ సర్పంచ్

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో నల్లచెరువు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మండెం రవీంద్రారెడ్డి కలిశారు. సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల పడుతున్న ఇబ్బందుల పై పోరాటం చేయాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు పేర్కొన్నారు.



# పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన ఈవోఆర్డీ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం కక్కల పల్లి పంచాయితీలో పారిశుద్య పనులను మండల ఈవోఆర్డీ వెంకటనాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని వీధుల్లో ఎక్కడ అపరిశుభ్రత, చెత్త చెదారం పేరుకుపోకుండా ప్రతిరోజు పారిశుద్య పనులు చేపట్టాలని కార్మికులకు తెలియజేశారు. డ్రైనేజిల్లో ఎక్కడైనా మురుగు నీరు నిల్వ ఉండి ప్రవహాంకు అడ్డంగా వెంటనే తొలగించి సజావుగా మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయితీని జిల్లాలోనే క్లీన్ పంచాయితీగా తీర్చిదిద్దాలని కార్మికులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజే సభ్యత్వ నమోదు



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లాలోని తాడిమర్రిలో జిల్లా సహాయ కార్యదర్శి ఎం రాము అద్వర్యం లో జరిగిన ఏపీడబ్ల్యూజే సభ్యత్వ నమోదు పాత్రికేయుల నుంచి స్పందన లభించడం ఆనందదాయక మని ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి చానా పార్టీ మోహన్ జాంపూల అజయ్ నాయుడు పేర్కొన్నారు శుక్రవారం నాడు స్థానిక చెన్నకేశవ స్వామి ప్రాంగణంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఒక్కరోజు 9 మంది సభ్యత్వం నమోదు చేసుకున్న యూనియన్ పట్ల తమకున్న నమ్మకాన్ని నిరూపించుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శులు జానపాటి మోహన్ షాంపులు అజయ్ నాయుడు మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు పరిష్కరించడంలో ఏపీడబ్ల్యూజే ఉండడం వల్లే ఏపీడబ్ల్యూజే అంటే పాత్రికేయుల నమ్మకం ఉండబట్టే దీని పట్ల అమితాశక్తి చూపుతున్నారని ఇదే అందుకు నిదర్శనమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుమ్మడం ఓబుళపతి గౌరవాధ్యక్షులు నాగరాజయ్య డివిజన్ కార్యవర్గం ఆదినారాయణ చందమామ వీర నారప్ప బండారు వెంకటేష్ , మండల పాత్రికేయులు అనంత సాయి ప్రభు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనదారులపై చర్యలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఉల్లంఘనలపై చర్యలు చేపట్టారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపై... త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్ మరియు రికార్డులు సక్రమంగా లేని వాహన చోదకులపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని... రోడ్డు సేఫ్టీ ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.

# ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవంపై అవగాహన ర్యాలీ




పరిగి మేజర్ న్యూస్ :ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవ సందర్భంగా పరిగి మండలంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల చేత అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్సార్ కూడలి వద్ద మానవహారం నిర్వహించి పరిశుభ్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, అప్పుడే కొన్ని ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి దేవి కార్యదర్శి నారాయణ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ ప్రత్యూష మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఏస్ ఆర్టీసీ కడప రీజనల్ చైర్మన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర , మేజర్ న్యూస్: ఏపీ ఏస్ ఆర్టీసీ. కడప రీజనల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టి న నాగరాజును మాజీ టిడిపి ఎమ్మెల్యే ఈరన్న శుక్రవారం అనంతపురం లోని ఏపీ ఏస్ ఆర్టీసీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కడప ఏపీ ఏస్ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈరన్న నాగరాజుకు శాలువా కప్పి , పూల మాల వేసి ఘనంగా సన్మానిం చి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు జరుగక మునుపే ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించడం ఎంతో అవసరం

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నేరాలు జరిగాక ఎటూ చట్టపరమైన చర్యలు చేపడతామని... అదే ఏవైనా నేరాలు జరుగక మునుపే ప్రజలను అప్రమత్తం చేస్తూ వివిధ అంశాలపై అవగాహన చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థులలో అవగాహన తీసుకురావడం ముఖ్యమన్నారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ ల మధ్య తేడా తెలియజేయడం, అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం మరియు స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, వరకట్నం మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలు, పిల్లలు నేరాలకు గురికాకుండా మనము ముందుగానే అవగాహన కల్పించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 541 కేసులు నమోదు చేశారు. రూ. 1,73,835/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 104 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 112 మందిని తనిఖీలు చేసి ఇద్దరిని పోలీసు స్టేషన్లకు తరలించారు. రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 157 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

# యథేచ్ఛగా ఇసుక తరలింపు

## అడ్డుకున్న గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి నిడిమామిడి పరిసర ప్రాంతాల్లో వంగ పేరు నది నుండి యథేచగా ఇసుక తరలిస్తుండగా గ్రామస్తుల అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. వంగ పేరు నది నుండి ప్రతిరోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారని దానివలన నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న బోర్లు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని వాటిని అడ్డుకోవాలని కోట్లపల్లి, గ్రామానికి చెందిన ఆదినారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాబు సాబ్, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి, శుక్రవారం పుట్టపర్తి తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామస్తులే కాక ఇతర గ్రామాల ట్రాక్టర్లు తో ఇసుకను తరలిస్తున్నారని ఇలా ఇసుకను తరలిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని వారు తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన తాసిల్దార్ రెవెన్యూ అధికారులను గ్రామానికి పంపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# దెబ్బతిన్న కల్వర్టుతో తీవ్ర ఇబ్బందులు



గుడిబండ మండలం న్యూస్:మండల పరిధిలోని గుడిబండ నుండి రొళ్లకు వెళ్లే మార్గం మధ్యలోని కల్వర్టు దెబ్బతిని ధ్వంసం అవడంతో నిత్యం వచ్చి వెళ్లే ద్విచక్ర వాహనదారులు , ఇతర వాహన చోధకులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు. స్పందించి కల్వర్టు మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు మరియు అక్కడి స్థానికులు అధికారులను కోరుకుంటున్నారు.



**ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆర్థిక కమిటీ సభ్యుల ఎన్నికల పోలింగ్ లో పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. ఓటింగ్‌లో పాల్గొని మూడు కమిటీలకు ఓటు హక్కు వినియోగించుకున్న దగ్గుపాటి ప్రసాద్.**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

# టిడిపి నాయకుల దాడులను అరికట్టండి

## ఎస్పీకి మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గం లో టిడిపి నాయకులు, వైసిపి నాయకుల పై దాడులు నిర్వహిస్తున్నారని వాటికి అడ్డుకట్ట వేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీకి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆమెకు వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైఎస్ఆర్సిపి నాయకులు పై దాడులు కొనసాగుతున్నాయని, పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు , మండలంలో అలాంటి అత్యధికంగా నమోదయాయని మహిళలని కూడా చూడకుండా వారిపై దాడులు నిర్వహిస్తున్నారని, వీటికి తోడు నల్లమాడ ,ఓడిసి మండలాల్లో రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, ఇటీవల కొత్తచెరువు మండలంలో వైసిపి నాయకులపై తెలుగుదేశం నాయకులు దాడులకు దిగుతున్నారని, ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఎస్పీ వెంటనే విచారణ చేపట్టి అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు పలువురు వైసిపి నాయకులు వెళ్లారు.

# ఆకుతోటపల్లి పంచాయతీలో పర్యటించిన డిపిఓ

## – హౌస్ టు హౌస్ జియో ట్యాగ్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశం



అనంతపురం, మేజర్ న్యూస్ : స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో హౌస్ టాక్స్ అప్డేషన్, హౌస్ టు హౌస్ జియో టాకింగ్ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆకుతోటపల్లి పంచాయతీలో పర్యటించారు. వాటర్ ట్యాంక్ శుభ్రతను పరిశీలించారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యలు ఫిర్యాదులు పరిష్కారాలు లో వచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ శిల్ప లేపాక్షి నగర్ ను సందర్శించారు. అక్కడ ఉన్న తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్యల గురించి విచారణ చేసి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# యాదవుల అభివృద్ధి, ఐక్యత కోసం కృషి చేస్తా

**- రాష్ట్ర డైరెక్టర్ కేశవయ్య**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన జాతి ఒక్క యాదవ జాతి రాష్ట్రవ్యాప్తంగా 20 శాతం పైచీలకు యాదవ, గొల్ల కులస్తులు ఉన్నారని అలాంటి యాదవ జాతి అభివృద్ధి ఐక్యత కోసం కృషి చేస్తానని రాష్ట్ర ఫెడరేషన్ డైరెక్టర్ కేశవయ్య పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని సోమందేపల్లి మండల వేణు మాధవ యాదవ హెల్పర్ సొసైటీ సంఘం నాయకులు నూతనంగా రాష్ట్ర ఫెడరేషన్ డైరెక్టర్గా ఎన్నికైన కేశవయ్యను తన స్వగృహం నందు శాలువాతో పూలమాలు బొకే ల తో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి దేశ స్థాయి వరకు ఒక్క యాదవ జాతి ఉన్నదని అలాంటి యాదవ జాతి ఈరోజు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అన్ని రకాలుగా వెనకబడి ఉందని అలాంటి జాతి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తమన గుర్తించిన పార్టీల కోసం ఎల్లవేళలా విధేయులుగా అభిమానం చూపుతామని గుర్తుంచుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. వీటన్నిటి పైన ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి యాదవ గొల్ల కులస్తులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సోమందేపల్లి యాదవ సంఘం నాయకులు కోరారు. భవిష్యత్తులో కుల అభివృద్ధి కోసం కుల ఐక్యత కోసం తమ వంతుగా కృషి చేస్తానని యాదవులు గొల్ల కులస్తుల కు జరుగుతున్న అన్యాయాలు రావాల్సిన వాటాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెల్తామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్, అమరప్ప యాదవ్, నరసింహమూర్తి యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,రాజగోపాల్ యాదవ్, గోపాల్ యాదవ్ ,మైలార్ యాదవ్, ఓబులేష్ యాదవ్, రవి యాదవ్, మనోహర్ యాదవ్, అంజి యాదవ్ శ్రీనివాసులు నారాయణ తదితరులు ఉన్నారు.

# గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎపిఆర్ఎస్కె అసోసియేషన్ చైర్మన్ మధు నాయక్, ప్రధాన కార్యదర్శి ఎస్హెచ్ఎం మయుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఆర్ఎన్ దివాకర్ జివై పద్మనాభం రావు, ఆర్టిసి అసోసియేషన్ నాయకులు ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లాలోని గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ) నూతన కమిటీని స్థానిక ఆఫీసు భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జానీ భాష, జాయింట్ సెక్రటరీ రాఘవేంద్ర, లింగుట్ల వి.ఓబులేసు అనంతపురము జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో రెగ్యులట్ విఆర్ఎలతో పాటు రిక్రూట్ మెంట్ విఆర్ఎని కూడా కలుపుకొని ఎన్నికలు జరుపడమైనది. శ్రీ సత్య సాయి జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు ఎ గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ వినోద్ కుమార్, జిల్లా సహా అధ్యక్షులు బిజి కాంత రాజు, జిల్లా ఉప అధ్యక్షులు సుబ్రమణ్యం, ఆంజనేయులు, మారుతి ప్రసాద్, కేశవ ప్రసాద్, నరసింహులు, జిల్లా ట్రెజరర్ ఎం సుదర్శన్ రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ అశ్విని, రెడ్డెప్ప, మణి పద్మ,రమణ, చంద్ర శేఖర్, కార్యవర్గ సభ్యులు, మల్లికాజుర్జున రెడ్డీ, బ్రహ్మానంద రెడ్డి, చిన్ననాగప్ప, అంజినేయులు, ప్రభావతి, పోతులయ్య, బాబు, పాపయ్యలు ఎన్నికూయ్యారు. ఎన్నికైన ప్రతి ఒక్కరికీ మరియు వారి రాష్ట్ర నాయకత్వానికి అంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఎపీజేఏసీ–అమరావతి సంఘాల పక్షాన అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేయడమైనది .

# మెస్ చార్జీలను విడుదలచేయాలి

**-ఏపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పెండింగ్ లో ఉన్న హాస్టల్ మెస్ చార్జీలను విడుదల చేయాలని ఏపీఎస్ఎఫ్ జిల్లా ప్రదానకార్యదర్శి బండిశివ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలో విద్యార్థులతో కలిసి ఏపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లా డుతూ....ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు సంబం ధించిన ఆరునెలల మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై ఆరునెలలు పూర్తిఅయిన వీరికి ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయలేదన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యావసర సరుకులధరలు అకాశాన్ని తాకుతున్నాయన్నారు. నెలనెలప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్చార్జీలు విడుదలచేయాలని డిమాండ్ చేశారు. చలికాలంలో విద్యార్థులకుదుప్పట్లను కూడా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ నాయకులు సుకృత్,దినేష్, స్వామి, కార్తీక్, పవన్ పాల్గొన్నారు.

# సర్మాస్వలికి ఉపగ్రహ టెక్నాలజీలో గుర్తింపు

**-కనేకల్లు బిడ్డకు ప్రపంచ గుర్తింపు**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని సర్మాస్ వలి కుమారుడు మనేగార్ సర్మాస్ వలి కి సర్వోన్నత ఉపగ్రహ పేలోడు టెక్నాలజీలో వ్యవసాయ ప్రాజెక్టుకు గుర్తింపుగా బెంగళూరులో అప్రిసియేషన్ అవార్డును శుక్రవారం అందుకున్నారు. బెంగళూరులోని చాణిక్య ఆడిటోరియం ఎథర్ వింగ్ ఎరో స్పాయిల్లో జరిగిన కార్యక్రమంలో ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ బాలక్రిష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వ్యవసాయ పంట ఉత్పత్తి అంచనాలను సులభతరం చేయడం అలాగే సౌర శక్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో వినియోగానికి అనుకూలంగా రూపొందించిన ప్రాజెక్టుకు గుర్తింపు ఇచ్చారు. ఈ ఘనత సాధించడం దేశంలోనే కనేకల్ కు చెందిన మనేగార్ సర్మాస్ వలి పేరు ప్రపంచ దృష్టిలో పడింది ఈ ఘనతను సాధించిన కనేకల్ సర్మాస్ వలికి పలువురు అభినందనలు తెలిపారు.



## బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. బిజెపి సంఘటన పర్వ్ సమావేశం శుక్రవారం పట్టణం లోని మారుతి రాఘవేంద్ర కల్యాణమండపం లో నిర్వహించారు. ఈ సమావేశానికి ధర్మవరం పట్టణం, రూరల్ మండల నాయకులు కార్యకర్తలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ధర్మవరం అసెంబ్లీ లో ఉన్న ప్రతి పోలింగ్ బూత్ కమిటీ పూర్తి చేయాలి అన్నారు. సత్యకుమార్ నాయకత్వం లో ధర్మవరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు సాకే. ఓబిలేసు,జింకా. చంద్రశేఖర్,చంద్ర,ధర్మవరం గోపాల్ రెడ్డి,గుండా. పుల్లయ్య,భక్తవస్థలం, డోలా. రాజారెడ్డి,జింకా రామాంజనేయులు,గిర్రాజు. నగేష్,రవీంద్ర రెడ్డి,శ్యాంరావు,లోకేష్, శంకర చంద్రశేఖర్,నాగభూషణ, మల్లికార్జున,రాధమ్మ, మహాలక్ష్మి,నాగమణి, కొండ మీదరాయుడు,,మహేష్, పల్లా నవీన్, శారదమ్మ ,మంజుల,తదితరులు పాల్గొన్నారు.

## ఏంపీకు అభినందనలు తెలిపిన ప్రజా ప్రతినిధులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధులు అనంత ˇపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు అభినందనలు తెలియజేశారు. శు క్రవారం అనంతపురంలో ఎంపీ అంబికా లక్ష్మీనా రాయణ స్వగృహం నందు రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాజీ జెడ్పి టిసి వెంకటరాముడు, పరిగి మాజీ జెడ్పి టిసి సూరి, గోరంట్ల బెల్లాల్ చెరువు చంద్ర, పెను కొండ బాలాజీ తదితరులు మర్యా దపూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించుకుని పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై ముందు చూపుతో ముందుకు సాగాలని వివరించుకున్నారు.

## ఆర్టీసీ చైర్మన్కు అభినందనలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రజా ప్రతి నిధులు శుక్రవారం అనంత పురంలో జరిగిన ఆర్టీసీ రీజినల్ చైర్మన్గా ఎన్నికై పదవి బాధ్యతలు స్వీకరించిన పూల నాగరాజుకు వాల్మీకి రాష్ట్ర ఫెడరేషన్ డైరెక్టర్ డి వి ఆంజనేయులు, మండల మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, రుద్దం మాజీ జడ్పిటిసి చిన్నప్పయ్య, హిందూపురం మాజీ జెడ్పిటిసి ఆదినా రాయణ, బెల్లాల్చెరువు చంద్ర, కరెంట్ శీను ఆయనకు శాలువాతో పూలమాలతో సత్కరించు అభినందనలు తెలియజేశారు. ఆర్టీసీ రవాణా సౌకర్యాలు తదితర వాటిపై సౌకర్యాల అభివృద్ధిపై దృష్టి సాధించాలనికోరారు.

## చిన్నారికి బద్దే నాయక్ సాయం మరువలేనిది



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** గత పది రోజుల క్రితం తీవ్ర జ్వరంతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న చిన్నారికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆర్థిక సాయం చేశారు. కళ్యాణదుర్గం పట్టణంలోని దామోదర్ సౌభాగ్య (వెంకటమ్మ)థియేటర్ దగ్గర శ్రావణ్ పిండి మిషన్ ఆడిస్తూ రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కుటుంబాన్ని పోషిస్తున్నారు. దామోదర్ కు భార్య లత, ఓ బాలుడు, బాలిక కలదు. బాలిక లిఖిత రెండవ తరగతి చదువుతోంది. గత పది రోజులు ఈ బాలిక అనంతపురం స్టార్ కిడ్స్ హాస్పిటల్ లో డెంగ్యూ జ్వరం తో బాధ పడుతూ చికిత్స తీసుకుంది. మొన్నటి రోజు స్టార్ కిడ్స్ హాస్పిటల్ వారు డెంగ్యూ జ్వరం కు మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు రెఫర్ చేయడం జరిగింది. బాలిక చికిత్సకు సహాయం కోసం పట్టణ యువకులు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా ట్రస్ట్ సభ్యులు బద్దేనాయక్ రూ.10వేలు, సురేష్ రూ.5వేలు, హరీష్ రూ.5వేలు చందాలు వేసుకొని రూ.20,000ల నగదును బాలిక బాబాయ్ పురుషోత్తంకి అందజేశారు. కార్యక్రమంలో పట్టణ యువకులు రుహల్లా, ప్రకాష్, ట్రస్ట్ వైస్ ఛైర్మెన్ సురేష్, కార్యదర్శి హరీష్, ప్రకాష్ సభ్యులు తిప్పేస్వామి పాల్గొన్నారు.

# జిల్లాలో ఎంఎస్ఎంఈ యూనిట్ల సర్వేకు సహకరించండి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్ : ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా లో ఎం ఎస్ ఎం ఈ సర్వే కు సహకరించి, ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 52వ జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతగా ఎం ఎస్ ఎం ఈ సర్వే -2024ను ఈ నెల 29వ తేదీ నుండి తిరిగి ప్రారంభించటం జరుగుతుంది అని అందువల్ల ఎం ఎస్ ఎం ఈ లు (పరిశ్రమలు, సేవరంగాలు, వ్యాపారసంస్థలు) ఉద్యమ్ రిజిస్ట్రేషన్ లోనమోదు కావాలి అని తెలిపారు. సర్వే లో భాగంగా క్షేత్రస్థాయిలో, డివిజన్ స్థాయిలో పరిశ్రమల అధికారులు, ఎంపిడిఓ లు, మండల ప్రత్యేక అధికారులు , మున్సిపల్ కమిషనర్లు, కమర్షియల్ టాక్స్ అదికారులు, అన్నీ ట్రేడ్ అసోసియేషన్లు బాగస్వామ చేసి అవగాహన సమావేశాలు నిర్వహించలి అని అన్నారు. మొబైల్ యాప్ద్వారా గ్రామ, వార్డ్ సచివాలయం సిబ్బంది తో వివరాలు నమోదు చేసేలా వారికి శిక్షణ ఇవ్వాలి అని ఆదేశించారు .

జిల్లాలో 2020-23 మరియు 2023-27 ఇండస్ట్రియల్ పాలసీల నందు 9 యూనిట్లకు గాను రూ.40.58 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. అలాగే సింగల్ విండో పోర్టల్ లో పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయములో ఆమోదించవలసిందిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు భూగర్భ జల శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం యొక్క ప్రగతిని మెరుగుపరచాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు మరియు జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజరు జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామిక పార్కుల స్థాపన ఎంతో అవసరము ఉందని తెలియచేశారు. జిల్లాలోని ఉపాధి అవకాశాలు సృష్టించే తయారీ మరియు సేవారంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలని పరిశ్రమల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సాహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం.శ్రీధర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామ వాశ్వరమ్మ, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళీమోహన్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ ముని ప్రసాద్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, ఎల్డీఎం నర్సింగరావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, డిపిఓ కార్యాలయం ఏవో నాగరాజు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజనేయులు, ఫ్యాప్సియా ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి వెంకటేష్, సిక్కి ప్రతినిధి రాజ్ కుమార్, డిఐఏ రెప్రజెంటేటివ్ రాజశేఖర్, పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ సీనియర్ నాయకుడు కాదలూరు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హీరేహాళ్ మండలంలోని బాధనహల్ గ్రామంలో టిడిపి పార్టీ సభ్యత్వ కార్యక్రమం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వ నమోదులో ముందంజలో ఉండాలని కోరుకున్నారు. పార్టీ సభ్యత్వం అనేది ఒక ధైర్యంగా భావించి అందరూ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓబులాపురం మహాలక్ష్మి అమ్మవారు కు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం సమీపాన వెలసిన మహాలక్ష్మి అమ్మ వరకు శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మా వరకు కుంకుమార్చన, గంగపూజ, గోపూజ,పుష్ప అలంకరణ, ప్రత్యేక హెూమాలు, నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులకు అన్నసంతార్పణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## అపార్‌ను వేగవంతం చేయండి

**– కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ**



అమడగూరు, మేజర్ న్యూస్: విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అపార్ ను వేగవంతం చేయాలని కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పూల కుంట పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మొదటగా పాఠశాలలో మౌలిక సదుపా యాలు తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకాన్ని ఆర్డీవో పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వివిఎస్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆపార్ పథకాన్ని తీసుకొచ్చిందని ఈ పథకాన్ని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రతి విద్యార్థికి సద్వినియోగం అదేవిధంగా అపార్ ను పూర్తి చేయాలన్నారు. ఆఫర్ పై విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులదే అన్నారు. త్వరలో జరగబోయే 10వ తరగతి పరీక్షలు సందర్భంగా విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంఈఓ జిలాన్ భాష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణపై విద్యార్థినులకు అవగాహన




**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** ప్రస్తుత కాలంలో మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్‌పై విద్యార్థినులకు అవగాహన అవసరమని ఉపాధ్యాయుని అరుణ తెలిపారు. మండల కేంద్రం లోని కేజీబీవి పాఠశాలలో ఒకేషనల్ ట్రైనర్ అలియాజ్ ఆధ్వర్యంలో లీర్నెట్ స్కిల్ ఫర్ లైఫ్ వారి సహకారంతో విద్యార్థులను స్థానిక సచివాలయం పరిశీలన కై వృత్తి విద్య శిక్షకులు తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ పై అవగాహన కల్పించి జీవితంలో విద్యార్థినులు రాణించాలంటే కచ్చితంగా కప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. 9 ,10 ,ఇంటర్ తరగతి విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి విద్య పై అవగాహన అవసరం ఉందన్నారు. 9వ తరగతి, వారికి ఈ విషయం పై అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావని, అరుణ, శోభ, రుద్రమ్మ, స్వాతి, పార్వతి విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుశాల్ హెల్త్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



హిందూపురం మేజర్ న్యూస్: వాసవ్య మహిళా మండలి విప్రో కేర్స్ సహకారం తో నిర్వహిస్తున్న కుశల్ హెల్త్ కేర్ క్లినిక్(తుమకుంట చెకపోస్ట్)ద్వారా శుక్రవారం రూరల్ మండల పరిధిలోని కోటిపి గ్రామం లో ఉచిత గైనిక్ క్యాంపు నిర్వహించటం జరిగింది. ఈ గ్రామం లో ఉచితంగా వైద్యం ఏర్పాటు చేసి 100 మంది మహిళలకు ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది. వచ్చిన వారిలో ఎక్కువగా నెలసరి సమయాల లో బాధ పడుతున్నట్టు గైనకాలజిస్ట్ అనూష తెలిపారు. అలాగే ఆడవారు గైనకాలాజికల్ సమస్యల లో ఎలాంటి నియమాలు పాటించాలి అన్న విషయం పై మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుశల్‌క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎం స్వానిధి ఆర్థిక లావాదేవీలపై లబ్ధిదారులతో సమావేశం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వీధి వ్యాపారులకు, వారి కుటుంబ సభ్యులకు మెప్మా సిబ్బంది, బ్యాంక్ వారు, డిజిటల్ పేమెంట్ అగ్రిగేటర్స్ (డిపిఏ) వారితో నానా దర్గా స్లమ్ నందు శుక్రవారం సమావేశం నిర్వహించారు. పిఎం స్వానిధి వీది వ్యాపారులకు పెండింగ్ లోన్‌ల పంపిణీ, సామాజిక ఆర్థిక ప్రొఫైల్, పిఎం స్వానిధి సే సమృద్ధి పథకం నందు 8 కేంద్ర పథకాలు, డిజిటల్ లావాదేవీలు చేయిం చుట, మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేయిం చారు. ఈ కార్యక్రమం లో యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన , జీవనజ్యోతి యోజన నమోదు చేసుకోవాలని తెలిపారు. వీధి విక్రయ దారులందరూ ఖచ్చితంగా డిజిటల్ పేమెంట్ సదుపాయం వినియోగించుకోవాలని తెలిపారు బ్యాంక్ ఇచ్చే రుణాలు సక్రమంగా కట్టుకోవాలని తెలియజేశారు. లేని పక్షంలో సిబిల్ స్కోర్ డౌన్ అవుతుంది తర్వాత ఏ ఇతర బ్యాంకు లోను లోను సదుపాయం ఉండదని తెలియజేశారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి క్యూఆర్ కోడ్ సదుపాయం వినియోగించుకోవాలని తెలియజేశారు. సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ మాధవి లత , గిరి , మెప్మా ఆర్పీల , మహిళా సంఘ సభ్యులు , స్ట్రీట్ వెండర్స్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు




కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అలాగే కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లకు ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్, పలువురు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాదిగ మందకృష్ణ, ఎమ్మార్పీఎస్ ప్రతినిధుల బృందం చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి న్యాయం జరిగే విధంగా సుదీర్ఘకాలంగా కృషి చేస్తూ సామాజిక న్యాయానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ తర్వాత ఉద్యోగం నోటిఫికేషన్ నిర్ణయం హర్ష నీయమని కొనియాడారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు ఆనంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సలహాదారు నాగప్ప, నాగభూషణం, పుల్లన్న, కిష్టప్ప, రామకృష్ణ తిరుపాలు, సూరి, లతోపాటు విశ్వనాథ్, నరసింహులు, నాగార్జున, గంగాద్రి, శ్రీనాథ్, ప్రతాప్, మురళి, సిద్ధూ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ నిర్ణయం హర్షణీయం

**– చంద్రబాబు చిత్రపటానికి న్యాయవాదుల క్షీరాభిషేకం**



హిందూపురం మేజర్ న్యూస్: కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం నిర్ణయించడం హర్షనీయమని న్యాయవాదుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని న్యాయవాదులు స్వాగతించారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని స్థానిక న్యాయస్థానం ముందు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తన పాదయాత్ర సందర్భంగా కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగానే మంత్రివర్గం నిర్ణయించి అసెంబ్లీలో ఆమోదించడం పట్ల న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి తోడు లోకాయుక్త మానవ హక్కుల న్యాయస్థానాలను కర్నూలు నుండి తరలించేది లేదని ముఖ్యమంత్రి ప్రకటించడం ఈ ప్రాంత న్యాయవాదులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి పురోభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి న్యాయవిభాగ పార్లమెంటు అధ్యక్షులు శివశంకర్, న్యాయవాదులు సుదర్శన్, సిద్ధు, నాగేంద్ర, మనోహర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, కోదండ రామారావు, శ్రీరాములు, వెంకటేష్, మురళి, ఈశ్వర్ రవిచంద్ర, రకీబ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.







జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116







విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,




## అరటి ఉత్పత్తులతో వెళ్ళే బనానా రైలు ప్రారంభోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.. ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : అరటి ఉత్పత్తులతో వెళ్ళే బనానా రైలు ప్రారంభోత్సవం సందర్భంగా నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లా డుతూ శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు, యల్ల నూరు, నార్పల, బుక్కరాయసముద్రం మండలా లలోని 6477 ఎకరాల్లో రైతులు పండించిన 4.9 మెట్రిక్ టన్నుల అరటి విదేశాలకు ఎగుమతి అవ్వడం పట్ల నియోజకవర్గ రైతులకు అభినం దనలు తెలిపారు. రైతులకు రైలు సౌకర్యం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ లకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి నుండి ముంబై కు రైలు వెళ్ళేందుకు పకడ్బందీగా సౌకర్యాలు కల్పించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ,జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ,సహకరించిన అధికారులుకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.






# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం ఉద్యమిస్తాం

**- ఏపీటిఎఫ్ పిలుపు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వంపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఎపిటిఎఫ్ ఉపాధ్యాయసంఘం నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పి జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలో ఏపీటిఎప్ ఉపాధ్యాయ సంఘం జోనల్ అధ్యక్షులు బొమ్మయ్య అధ్యక్షతన శుక్రవారం ఏపీటీఎఫ్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీటిఎఫ్ రాష్ట్ర నేత నరసింహులు, జిల్లా అధ్యక్షుల రాయల్ వెంకటేష్, సీనియర్ నాయకులు బి వెంకటేశ్వర్లు, బీసీ తిమ్మప్ప, ఈరప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వనాయకులు ఉపాధ్యాయులకు అనేక ఇచ్చారని,వాటి అమలు గురించి పట్టించుకోకపోగా ఆఫర్ తో కొత్తఇబ్బధులు ప్రారంభ మయ్యాన్నారు. కుందుర్పి మండలంలో ఆరు హైస్కూలలో ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి ఇంగ్లీషు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రమోషన్లతో ఆపోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ కృష్ణ, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు సంగప్ప వీరాంజినేయులు, ఈరన్న, బసవరాజు, గురుమూర్తి, రామప్ప, చెన్నకేశవులు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, మంజునాథ్, కంబదూరు మండలప్రధాన కార్యదర్శి అక్కులన్న, శెట్టూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్, మురళి సీనియర్ నాయకులు, వీరభద్ర నగేష్, రవి, భువనేంద్ర, ప్రభాకర్ రెడ్డి, మైలారప్ప, వన్నూర్ స్వామి తదితరులు తెలిపారు.

# వరి పంటను సందర్శించిన వివిధ గ్రామాల రైతులు



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సానేవారిపల్లి గ్రామం లో నాటీ రకాల వరి పండించిన రైతు సుదర్శన్ రెడ్డి పొలంలో ఐదు రకాల నాటి విత్తనాలు హ్ చ్ డి ఎఫ్ సి బ్యాంక్ వారి సహకారంతోవాసన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ రైతు సంఘం ద్వారా నాటి విత్తనాలను ఉత్పత్తి చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నా మని వాసన్ సమస్త ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ తెలిపారు. నాటి విత్తనాలు రైతుల పండించడం ద్వారా భూమి సారవంతంగానూ ప్రజలు ఆరోగ్యం గాను, ఉంటారని ఆయన పేర్కొన్నారు. పూర్వికులు గతంలో దేశి వాలి విత్తనాలు మిరప బెండ సజ్జ జొన్న అలసంద, పెసర, మినుము లాంటి విత్తనాలను పండించే వారని వాటి ద్వారా భూమిలో ఎక్కువ కాలం పంట ఉండడం వల్ల భూమి సారవంతంగానూ విత్తనాలకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కు వగాను ఉంటుంద న్నారు. వీటిని ఆహారంగా తీసుకో వడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. హైబ్రిడ్ విత్తనాల వల్ల వాటిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల విత్తనాలకు పురుగులు తెగులు ఎక్కువ ఆశించడం వల్ల ఎక్కువ రసాయన క్రిమిసం హారక మందులు వాడడం వల్ల భూమి విషపూరితమై ఆహా రం కలుషితమై ప్రజ లు ఆరోగ్యం దెబ్బతిని అనేక రకాల జబ్బులు దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడుతున్నా రని ఆయన అన్నారు. దేశవాళి విత్తనాలు ఉత్పత్తి చేయడం వల్ల భూమి సారవంతం తో పాటు ప్రజలు ఆరోగ్యం కూడా నిలక డగా ఉంటుందని వీటిని ఉత్పత్తి చేసే కార్యక్రమం రైతుల అలవర్చుకోవాలన్నారు.అదేవిధంగా సామ, కొర్ర, సజ్జ,జొన్న చిరు ధాన్యాలను పండించి వాటి ని తినడం అలవాటు చేసుకో వాలన్నారు.

సానేవారిపల్లిలో వరి పంట లో ఫీల్డ్ డే నిర్వహించి పండించినటువంటి వరి పంటలో ఎకరానికి పంట కోత ప్రయో గము ద్వారా దాదా పుగా 55 బస్తాలు వచ్చాయని పంట కోత ప్రయోగం ద్వారా రైతులకు దిగుబడిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వరి పంటను సాగుచేసిన రైతు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ వరి పంటకు ఘనజీవామృతం దిబ్బ ఎరువు, ఆకు తొక్కడం, జీవామృతాలు తప్ప మరేమీ నేను నా పొలానికి వేయలేదని తెలియజేశారు

## కంప చెట్లను తొలగించిన సర్పంచ్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం చోళ సముద్రం గ్రామ పంచాయితీ సర్పంచ్ వడ్డే రమాదేవి రోడ్లకు ఇరువైపులా ఉండే కంప చెట్లను శుక్రవారం జెసిబి తో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు రోడ్ల మరమ్మత్తులను చేపడుతున్నామని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా గత వర్షాలకు కంప చెట్లు విపరీతంగా పెరిగిపోయినవి, ప్రయాణికులకు ప్రమాదాలకు గురికాకుండా రోడ్లకు అడ్డంగా పెరిగిన కంపచెట్లను తొలగిస్తున్నామని తెలిపారు.

## రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై రామాంజనేయులుకు ఘన సన్మానం

తాడిపత్రి, మేజర్ న్యూస్ :
రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ వై రామాంజనేయులు ఎన్నికైన సందర్భంగా శుక్రవారము భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు స్వగృహం నందు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు చెన్నా రంగనాయకులు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల కంబగిరి, సంచార జాతుల జిల్లా నాయకులు వీరభద్రయ్య మరియు సూరి నాగన్న పాల్గొన్నారు.



# అపార్‌కు పడరాని తిప్పలు..

**-ఇదే అదునుగా భావించి వ్యాపారం చేసుకుంటున్న పంచాయతీ కార్యదర్శులు**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థుల అభ్యున్నతి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన అపార్ లో పేరు, జన్మంచిన తేది, స్వగ్రామం తదితర వివరాలతో కూడిన లేట్ బర్త్ ధృవీకరణ కోసం కేవలం 50 రూపాయల చలనా కట్టాల్సి ఉండగా, కంబదూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారం గా ఇదే అదును భావించి వ్యాపారం చేసుకుంటున్నారు. ఒక్కో విద్యార్థితో వెయ్యి రూపాయల నుండి రెండు లేక మూడు వేల రూపాయల వరకు దండుకుంటున్నట్లు పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ప్రకృతి ప్రకోపంతో కరువు తో అల్లాడుతున్న రైతాంగానికి కాస్తా అండగా నిలిచి సాయం చేయాల్సిన అధికారులు ,ఇలా నిలువ దోపిడికి పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. లేట్ బర్త్ ధృవీకరణ పత్రం మంజూరుకు కేవలం రూ.50లను చలనా కట్టించుకోవాలన్న ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి జలగల్లా మాదిరిగా వేలకు వేల రూపాయలను దండుకుని ముప్పతిప్పలకు గురి చేస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. కావున ఈ విషయమై మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పేదలకు 3సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**- సీపీఐ తాలూకా కార్యదర్శి జె మల్లికార్జున**



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల వాగ్ధానం మేరకు ఇల్లు లేని నిరు పేదలకు గ్రామాల్లో 3సెంట్లు పట్టణాల్లో 2సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్ళు నిర్మించాలని శుక్రవారం పి నారాయణపురంలో సచివాలయ ఎదుట ఇళ్ళు లేని నిరుపేదలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ తాలూకా కార్యదర్శి జే మల్లిఖార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇంటి స్తలాలు అనువు గాని చోట ఇచ్చారన్నారు. అవి కూడా ఒకటిన్నర సెంటు స్థలం ఇవ్వడము తో లబ్ధి దారులు మొగ్గు సూపలేదన్నారు. దీంతో ఎన్నికల వేల ఇచ్చిన.హామీని అమలు పరసాలని వ్యక్తిగత అర్జీలు సచివాలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాఖ కార్యదర్శి కామ్రేడ్ చిన్న ఓబులేసు, లబ్ధిదారులు మహేశ్వరి, ఈశ్వరమ్మ, హర్షిత, అనిత, రాజేశ్వరి, వీరాంజనేయులు, రాము, ఆసాది, రాము, మారెన్న, రాంప్రసాద్, మాలతి, నాగార్జున, రవి, నాగేంద్ర, సంజీవ రాయుడు, జక్కా అరుణ జక్కా శ్యామల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జిత శెలవుల నగదు బకాయిలను చెల్లించాలి - ఎస్‌టియు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలంలో ఎస్ టి యు సభ్యత్వ స్వీకరణ సమస్యల సేకరణ ను శుక్రవారం కనేకల్ మండల పరిధిలోని హనకనహాల్, సొల్లా పురం, హనుమాపురం, కనేకల్ బాలురు, బాలికలు, ఉర్దూ, ఉడేగోళం, కనేకల్ లోని ప్రాథమిక పాఠశాలల్లో కార్యక్రమము చేపట్టారు. ఈ సంధర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు మట్లాడుతూ దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్జిత శెలవుల నగదు బకాయిలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. జిఒ 117 ను రద్దు చేయాలని అలాగే పాఠశాలల సమయపాలన పెంచే కార్యక్రమంను విరమించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బంది పెట్టే కార్యక్రమాన్ని విరమించాలని అలాగే 12వ పిఆర్‌సి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో 30 శాతం ఐ ఆర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల కు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ లు గా పదోన్నతి కల్పించాలని, కెజిబివి స్టాఫ్ కు ఎంటిఎస్ అమలు చేయాలని, మున్సిపల్ టీచర్లకు స్కూలు అసిస్టెంట్ ల పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయుల బదిలీలు వేసవి సెలవులలో చేపట్టడానికి బదిలీల చట్టము తేవాలని, పి ఎఫ్ ను ఆన్ లైన్ లో పొందుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు మండల సీనియర్ నాయకులు పి కిరణ్, జి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** తాడిమర్రి మండలం అత్మకూరు గ్రామంలో శుక్రవారం పశువైద్యులు స్వర్ణ లత అద్వర్యంలో ఉచితా గర్భ కోశ చికిత్సా శిబిరం నాడు నిర్వహించారు. 90% కచ్చితత్వంతో పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయు పథకం ప్రాచుర్యనిమిత్తం, ఆ పథకానికి మంచి పశువుల ఎన్నికకు, రైతుల అవగాహన కొరకు, గ్రామంలో అన్ని పశువులను పరీక్షించుట కొరకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరము ఏర్పాటు చేయడమైనది. విదేశీ జాతులనే కాక స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్పర్కార్ వంటి కావలసిన బ్రీడ్ లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉండడం, పుట్టేది పేయిదూడ కనుక ఈనునప్పుడు ఆవుకు కష్టం లేకుండా ఈనడం, పుట్టే పేయిదూడ చూడి నిలిస్తే 20% అధిక పాలనిచే శక్తి కలిగి ఉండడం అనునవి ప్రత్యేక లాభదాయకమైన అంశమలని డి.ఎల్.డి.ఏ., అనంతపురం జిల్లా కార్యనిర్వహణాధికారి అయిన డాక్టర్ టి.వి.సుధాకర్ తెలిపారు. కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందుతుందని, గ్రామములో అత్యధిక పాడి కొరకు పేయిదూడలు మాత్రమే పొందే ఆధునిక సాంకేతిక విప్లవముగా ఈ పథకం మారగలదని ఆశాభావం వ్యక్తపరిచారు. గర్భకోశ వ్యాధులతో ఉన్నవాటిని, ఎద లక్షణాల పశువులను, చూడి పశువులను చూపించి తగు జాగ్రత్తలు, నివారణోపాయాలు సూచిస్తూ, డాక్టర్ టి.వి.సుధాకర్ హాజరయిన రైతులకు, పశువైద్యులకు ప్రత్యేక శిక్షణ, మెలుకువలు తెలియచేసారు. కార్యక్రమంలో, డాక్టర్ సుధాకర్ జిల్లా పశుగణాభి.వృద్ధి సంస్థ, అనంతపురం వారు, పశువైద్యులు స్వర్ణ లత, తాడిమర్రి పాల్గొన్నారు.

# మండల వైసీపీ కన్వీనర్ వన్నూరుస్వామి రాజీనామా



**హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రము హెచ్ ఆర్జి గెస్ట్ హౌస్ నందు శుక్రవారం మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. లిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి మాట్లాడుతు.. వైసిపి పార్టీ ఆవిర్భావం నుండి ఒక సామాన్య కార్యకర్తగా ఉంటూ ఆ తర్వాత పార్టీ అధిష్టానం, మండల వైసిపి కార్యకర్తల సూచనలు మేరకు మండల వైసిపి కన్వీనర్ గా ఎన్నికై ఆ రోజు నుండి ఈ రొజు వరకు పార్టీ కన్వినర్ గా పని చేస్తూ పార్టీ విజయానికి నా వంతు కృషి చేశాను అని తెలిపారు. పార్టీలో ఇంక కొత్త వారికి కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని అని ఉద్దేశ్యంతో పార్టీ మండల వైసిపి కన్వీనర్ పదవికి రాజీనామా చేస్తున్నాను అని తెలిపారు, రాబోయే రోజుల్లో కూడా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ఉంటాను అని ఈ సభను ఉద్దేశించి మాట్లాడారు. మండల వైసిపి పార్టీ కన్వీనర్ గా పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు ఎవరిని ఎన్నుకున్న అందరి నిర్ణయం మేరకు నడుచుకుందాం అని తెలిపారు. అలాగే నాకు ఇన్ని రోజులుగా మాకు అండగ నిలిచిన ప్రతి ఒక్కరికీ పెరు పేరున కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మరెడ్డి పూలకుర్తి చంద్ర , హెచ్ కె హనుమంత్ రెడ్డి, మండల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆందోళనలో భాగంగా కార్మికులు విధులు బహిష్కరించి నిరసన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు విధులను బహిష్కరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. 2 ,వ రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు నేటికీ పరిష్కారం కానీ కార్మికుల హక్కులులి. రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ , కనీసం మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన కమిషనర్ గారు ఉన్నత అధికారులు పాలకవర్గం సంబంధించి కార్మికులు విధులు బహిష్కరించి రెండు రోజు కావస్తున్న కనీసం ప్రజలు పరిస్థితి ఏమి, కార్మికుల సమస్యలు ఎలా పరిష్కారం చేయాలనే ఆలోచన లేకుండా కార్మికులందరి నడిరోడ్డు మీద వదిలేసిన పరిస్థితి , రెండో రోజు కూడా అధికారులు ఎలాంటి స్పందన లేనందున కార్మికులందరూ లిమున్సిపల్ ఆఫీసు ముందర నుంచి ర్యాలీగా బయలుదేరి సప్తగిరి సర్కిల్ , కమలానగర్ , రాజు రోడ్డు మీదుగా, అంబేద్కర్ విగ్రహం దగ్గర వరకు ర్యాలీ కొనసాగించడం జరిగినదిలి, ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాలకవర్గం కార్మికుల సమస్యలను పరిష్కారం దిశగా చేయాలని కార్మికులందరికీ సకాలంలో పనిముట్లు రక్షణ పరికరాలు ఇవ్వాలని అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించి వారికి సంబంధించిన ఎక్సిగేసియా డెత్ క్లైమ్ ఇవ్వాలని , ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ కార్మికులకు సంబంధించి ఈపీఎఫ్ ఈఎస్ఐ కన్సల్టెంట్ ఏర్పాటు చేసి ఈపీఎఫ్ ఈఎస్ఐ లో ఉన్న తప్పు ఉప్పులను సరిచేయాలని ఇంజనీరింగ్ సెక్షన్ విభాగంలో 2011వ సంవత్సరంలో ఉన్న పిఎఫ్ సంబంధించి 11 నెలల అమౌంట్ ని కార్మికుల అకౌంట్లకు వెయ్యాలని రెగ్యులర్ కార్మికులకు యూనిఫారాలు, కొబ్బరినూనె, సబ్బులు ,చెప్పులు, ఆ ప్రాన్స్ లు, ఇవ్వాలని అదనపు కార్మికులకు బకాయి ఉన్న నాలుగు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని వారందరికీ 15 వేల రూపాయల వేతనంతో పాటు ఈపీఎఫ్ ఈఎస్ఐ కట్టే విధంగా ఏర్పాటు చేసి అనంతపురం పట్టణ ప్రజలకు అనుకూలంగా 200 మంది కార్మికుల సంఖ్య పెంచాలని తెలియజేస్తూ, ప్రధానంగా కార్మికులు పని భారంతో అనేక ఇబ్బందులకు గురవుతూ అనారోగ్యంతో చనిపోతున్న ,కార్మికులని పట్టించుకో పోవడం చాలా దౌర్భాగ్యం, మున్సిపల్ కార్మికుల పట్ల అనంతపురం పట్టణ ప్రజల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేని ఇలాంటి ఉన్నత అధికారుల నిర్లక్ష్య వైఖరి విడాలని ,లేని పక్షాన మరింత ఆందోళన పోరాటాలు చేయడానికి కూడా మున్సిపల్ కార్మికుల సంసిద్ధమవుతారని ప్రజల మద్దతు తీసుకొని మునిసిపల్ ఆఫీసుల దగ్గర కలెక్టర్ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు కూడా చేపడతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆదినారాయణ, జయరాం, నారాయణ స్వామి, హిమంబి, రవి, చిన్న నరసింహులు, సిఐటియు అనుబంధ సంఘం ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు వెంకటేష్, రాజు, ముత్తు, సరదానమ్మ, కార్తీక్ ,నాగు, శేఖర్, తదితర కార్మికులందరూ పాల్గొనడం జరిగినది.



# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి గీతం ఆవిష్కరణ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అడవిలో అందగాడు అయ్యప్ప స్వామి తెలుగు పాట ను శుక్రవారం మండల తహశీల్దార్ అనంతాచారి,అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు హరి ప్రసాద్ బెల్లపు,సొసైటీ బ్యాంక్ మేనేజర్ వెంకటాచలం సమక్షంలో ఆవిష్కరించగా సొసైటీ మాజీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి,రిటైర్డ్ టీచర్ రామచంద్రా రెడ్డి, నాగేశ్వరయ్య, టైలర్ నిజాం,మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి, జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోడూరు శ్రీకాంత్, అమ్మ ప్రశాంతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నగేష్,గౌడ్ తదితరులు పాల్గొని రచయిత లవ్లీ లక్ష్మణ్ ను సన్మానించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. గత 2022 లో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో మాలధారణ దీక్ష చేసి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం కొద్దిరోజులకే తమిళ రచయితగా అవకాశం వచ్చిందని తమిళనాడుకు చెందిన లవ్లీ లక్ష్మణ్ ఈ సందర్భంగా తెలిపారు. వక్తలు మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన లవ్లీ లక్ష్మణ్ రాసిన పాట తెలుగులో తొలిసారి గా పాడడం అభినందనీయమని, శ్రీ సత్య సాయి జిల్లాలో ఒడిచెరువు బండపై శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ విశిష్టత రాష్ట్ర సరిహద్దులు దాటి పొరుగు రాష్ట్రాల్లో పాట ద్వారా భక్తిశ్రద్ధలతో రచయిత లవ్లీ లక్ష్మణ్ పాడడం ఆనందంగా ఉందని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, ఆలయ సేవకులు హర్షం రచయిత లవ్లీ లక్ష్మణ్ కు, సంగీత దర్శకుడు అజీమ్ రాజుకు,చిన్నారి అష్మాకి ధన్యవాదాలు తెలిపారు.దిగువ పల్లి గ్రామ అయ్యప్ప స్వామి మాలధారులు, భక్తులు 400 మందికి అన్నదానం ఏర్పాటు చేశారన్నారు.

# నూతన బస్సు ప్రారంభం




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : బళ్ళారి నుండి సందూర్ కు నూతన బస్ ను శుక్రవారం కేఆర్ ట్రావెల్స్ బస్సు ను ప్రారంభించారు ఈ బస్ బళ్ళారి. హీరేహాల్ రాంపుర కెలగుల కనివే .సంతే గుడ్డ. తొణిసి గేరే. గొల్లింగనహళ్లి. చోర్నూరు. బంద్రి. సందూరుకు బస్ ప్రారంభించినట్లు బస్ మాలికుడు దే వరాజ్ తెలిపారు ఈ కార్య క్రమంలో హెచ్ ఆర్ ఉమేష్ రాళ్ళ తిమ్మా రెడ్డి .సోమన గౌడ. కలీం .నాసిర్ జగదీష్ తదితరుల పాల్గోన్నారు

# దివంగత రమావత్‌కు శ్రద్ధాంజలి

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ప్రముఖ ఆర్తో వైద్యులు డాక్టర్ బాలాజీ సోదరులు కీర్తిశేషులు రమావత్ బాబూలాల్ ( వైకుంఠ సమారాధన) కార్యక్ర మానికి శుక్రవారం మాజీమంత్రి సి.డబ్ల్యూ. సి సభ్యులు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి హాజర య్యారు. ఆయన రమావత్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు కేటి శ్రీధర్ ,పరిగి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఈశ్వరప్ప, ఉదయ్ పాల్గొన్నారు.





## 26వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

### భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ పిలుపు (సిఐటియు-అనుబంధం)

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ ఆఫీస్ వద్ద మహా ధర్నాలో ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ పిలుపు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 21 రద్దు చేస్తామని చెప్పారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉచిత బస్సు అమలు చేస్తామని అంటున్నారు దానికంటే ముందే ఆ పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఆదుకోవాలని వాహన మిత్ర 15000 ఇవ్వాలని భగత్ సింగ్ ఆటో డ్రైవర్ యూనియన్ డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో.. ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు, భగత్ సింగ్ ఆటో యూనియన్ టౌన్ అధ్యక్షులు షేక్ అజం భాష, రెండో పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు నాగరాజు, ఆఫీస్ బేరర్స్ మురళి స్టాండ్ లీడర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షదారులకు అనంత ఆత్మీయ ఆతిథ్యం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన హైదరబాద్ కు చెందినా మహేశ్వరం శబరిమల పాదయాత్ర బృందం ఈ నెల 10వ తేదిన తుక్కుగూడ అయ్యప్ప టెంపుల్ నుంచి బయలుదేరి ఈ దినం అనంతపురం కు చేరుకున్నారు. ఈ బృందానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మరియు సభ్యులు సోములదొడ్డి వద్ద స్వాగతం పలికినారు. అనంతరం తపోవనం లోని చిన్మయ జగదీశ్వర ఆలయం లో తాత్కాలిక వసతి ఏర్పాటు చేసి అనంతరం వారందరికీ వివిధ రకాల పిండి వంటలతో భిక్ష ఏర్పాటు చేసారు. ఈ భిక్ష కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాతృమూర్తి రుక్మిణి ఆర్థిక సాయం అందించారు.వేణుగోపాల్ గురుస్వామి, ఎదులకంటి కిశోరే గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో దాదాపు 55 మంది అయ్యప్ప మాల దారులు పాదయాత్ర చేస్తూ డిసెంబర్ 16వ తేదికి శబరిమల చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్, చిన్మయ జగదీశ్వర ఆలయం కోశాధికారి రఘు స్వామి, కార్యవర్గ సభ్యులు రామాంజినేయులు, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్, రాఘవేంద్ర,ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం

మదకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామములో ఉన్న వేంకటేశ్వర వృద్ధాశ్రమం లో శుక్రవారం కొడుమడుగు గ్రామానికి చెందిన హరీకృష్ణారెడ్డి మరియు కల్యాణి దంపతుల కుమారుడు వేద్ ఆర్యన్ రెడ్డి శుక్రవారం పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు వృద్దులకు అన్నదానం చేసి, పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు.దాతలు హరికృష్ణారెడ్డి కల్యాణి దంపతులకు వెంకటేశ్వర వృద్ధాశ్రమం అధ్యక్షుడు తిమ్మా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో వృద్ధాశ్రమం అధ్యక్షుడు తమ్మారెడ్డి,దాతలు హరీకృష్ణారెడ్డి కల్యాణి,వృద్దులు,వృద్ధాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన గురుకులాల్లో టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### - జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి జీవీవీఎస్ నాయకుల వినతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గిరిజన గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బి.రామాంజినేయులుకు గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం (జీవీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని పెన్నార్ భవన్‌లో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది నెలలుగా గిరిజన గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లలో అభద్రత భావం నెలకొందన్నారు, దీని వల్ల చాలామంది టీచర్లు డీఎస్సీ లో తమ ఉద్యోగాలు పోతాయన్నారు. గతంలో మమల్ని సెలక్షన్ చేసే సమయంలో పోస్టులు గురుకులం సొసైటీ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి మరి నియమించారని, అయితే ప్రస్తుత ప్రభుత్వం డీఎస్సీలో గిరిజన గురుకుల టీచర్లను భర్తీ చేస్తామని తెలపడం బాధాకరమని, ఇన్ని రోజులు పనిచేస్తున్న టీచర్ల తమకు ఉద్యోగ భద్రత లేందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. చాలామంది విద్యార్థులకు సరైన బోధన ఇవ్వలేక ఇటు విద్యార్థులు అటు టీచర్లు మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులం టీచర్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని కోరారు. టీచర్లు అతి తక్కువ జీతాలకు పనిచేస్తూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, ఎన్నో సంవత్సరాలుగా పనిచేసిన వీరుని ప్రస్తుతం తొలగిస్తామని ప్రభుత్వం తెలపడం బాధాకరమన్నారు. టీచర్లకు న్యాయం చేసి గిరిజన విద్యార్థుల భవిష్యత్తు నిలవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దశరథ్ నాయక్, కృష్ణా నాయక్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

## 26న కలెక్టరేట్ ఎదుట ధర్నాకు తరలిరండి - ఏఐటీయూసీ




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాలకు రైతులు, కార్మికులు, కర్షకులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్,ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలను తుంగలోతొక్కి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి 44 కార్మిక చట్టాలను కొనసాగించాలన్నారు,కనీస వేతనాలు 26 వేలుకు పెంచుతున్నామని కేంద్రం ప్రకటించినా అమలుకుమాత్రం నోచుకోవడం లేదన్నారు,అసంఘటిత రంగ కార్మికులు అయిన ఆటో,హమాలీ,వీధి వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలన్నారు,కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయకుండా నిలుపుదల చేసే భాధ్యత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు,జిల్లా ఉపాధ్యక్షులు నాగవేణి,శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శులు చిరంజీవి,రాజు,ఇబ్రహీం,ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషా తదితరులు పాల్గొన్నారు.

## అపార్ పేరిట మీసేవ కేంద్రాలు వసూళ్లు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: అపార్ నమోదులో మీ సేవా కేంద్రాల నిర్వాహకులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ప్రభుత్వ నిర్దేశిత ధరల కన్నా అధిక మొత్తంలో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని వారిపై దర్యాప్తు నిర్వహించి, నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు అవసరాల నిమిత్తం, భవిష్యత్తులో వారు ఎటువంటి ఇబ్బందులు గురి కాకుండా ఉండడానికి ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని విద్యార్థికి కేటాయించిన ఐడీ లో నమోదు చేయడానికి ప్రభుత్వం అపార్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో విద్యార్థుల పార్థ సర్టిఫికెట్ లోనూ, ఆధార్ నమోదు లో తేడాలు ఉన్న సరిదిద్దుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. వివరాలు సక్రమంగా లేని విద్యార్థుల వివరాలను సక్రమంగా నమోదు చేయడానికి , పాఠశాలలోనూ, మీసేవ కేంద్రాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వీటిని తహసిల్దార్, ఆర్డీవో కార్యాలయంలో పరిశీలించి సరిదిద్ది అనంతరం విద్యార్థులకు అందివ్వడం జరుగుతుందన్నారు. గతంలో విద్యార్థులు సంబంధించిన వివరాలు నమోదు సక్రమంగా జరగక పోయినా వాటిని సరిదిద్దడానికి నోటరీ ద్వారా అందించాల్సి ఉండగా నోటరీ విధానం ద్వారా తల్లిదండ్రులకు అధిక వ్యయప్రయాసలకు గురికావాల్సి వస్తుందని గమనించిన ప్రభుత్వం నోటరీ అవసరాన్ని తొలగించిన స్థానిక మీసేవ కేంద్రాల వారు తప్పనిసరిగా నోటరీ కావాలంటూ వందలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. వివరాల నమోదుకు స్వల్ప పాటి సొమ్ము తీసుకోవాల్సి ఉండగా వాటి కోసం వందలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక భాగం నిరుపేదలు, నిరక్షరాసులు పిల్లల చదువు కోవడం జరుగుతుంది, నిరక్షరాస్యత కారణంగా పిల్లల తల్లిదండ్రులు జనన సర్టిఫికెట్ లో, ఆధార్ నమోదు లో తేడాలు గుర్తించకపోవడం తో ప్రస్తుతం వారు వాటిని సరిదిద్దు కొనేందుకు అపార్ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. వీటికి తోడు సిబ్బంది నిర్లక్ష్యం సాంకేతిక కారణాల వలన విద్యార్థుల వివరాలు ఒకే రీతిగా లేని పరిస్థితి నెలకొందని దీనిని ఆధారంగా చేసుకొని మీ సేవ కేంద్రాల వారు భారీగా సొమ్ము వసూలు చేయడం అన్యాయమన్నారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న మీసేవ కేంద్రాలపై తనిఖీ చేసి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలంటూ తాసిల్దార్ నారాయణస్వామికి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఒక్కో విద్యార్థికి అపార్ నమోదు కోసం 2000 రూపాయల వరకు ఖర్చు అవుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, వెంకటనారాయణ, నారాయణస్వామి, కృష్ణయ్య, ఆనంద్, అశోక్, శ్రీనివాసులు, చంద్ర, కుళ్లాయప్ప, వెంకటకృష్ణ, ఇమామ్ పాల్గొన్నారు.

# జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు తనకల్లు కో కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, మాజీ సర్పంచ్ శివరాం ఆధ్వర్యంలో శుక్రవారం జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించారు. జిల్లా టిడిపి బీసీ సెల్ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగ భూషణం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రమాద బీమా సభ్యత్వం నమోదు ను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని, బడుగు బలహీన వర్గాలకు చెందిన ముఖ్యంగా ఫోర్ వీలర్, టూవీలర్స్ వాహనదారులు, ఆటోలు, బొలెరో, ఐచర్, ఆర్టీసీ బస్సులు నడిపే డ్రైవర్లు క్లీనర్లు ప్రత్యేకంగా ఈ సభ్యత్వం చేసుకోవాలని సహజ మరణం మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు, యాక్సిడెంట్ అయితే రెండు లక్షల రూపాయలు ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షల రూపాయలు వర్తించే విధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టిందన్నారు. అదేవిధంగా కదిరి నియోజకవర్గంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేరును రాష్ట్ర ముఖ్యమంత్రి గుర్తించే విధంగా ఉండాలని మొదటి స్థానం లోకి తేవాలంటే కదిరి నియోజకవర్గం లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కృషి చేయాలని, తనకల్లు మండలం 17 గ్రామ పంచాయతీ లో ఉన్నటువంటి బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, మాజీ సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులతో సహా ముఖ్య నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, శివరాం, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం, మహిళలు వెంకట సుబ్బమ్మ, రామలక్ష్మమ్మ, నిర్మలమ్మ, చౌడమ్మ, రామాంజనేయులు, శ్రీనివాసులు, వెంకటేశులు, వెంకట రమణ, ఆపరేటర్ అజయ్, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్‌ను స్వాగతిస్తున్నాం

### - దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు హనుమంతు



**మడకశిర, మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు కంటే ముందుగానే ఎస్సీ వర్గీకరణ విషయంపై పరిశీలనకు నియమించిన రాజీవ్ రంజన్ కమిషన్ నివేదిక సమర్పించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వర్గీకరణకు సీఎం చంద్రబాబు తొలి నుంచి మద్దతు తెలుపుతూ అండగా నిలవడం హర్షించదగ్గ విషయమని మరి ముఖ్యంగా 2000 సంవత్సరంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దాదాపు 22500 ఉద్యోగాలు రావడానికి కృషి చేసిన చంద్రబాబు నాయుడు గారికి ప్రతేక ధన్యవాదాలన్నారు. . ఎస్సీ వర్గీకరణ పై క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆ నివేదిక ఇవ్వాడానికి కమిషన్కు ప్రభుత్వం 60 రోజుల గడువు ఇచ్చిందని అంతకంటే తక్కువ సమయంలోనే నివేదికను ప్రభుత్వానికి సమర్పించుటకు రాజీవ్ రంజన్ కమిటీ కృషి చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ పూర్తి అమలు పరచినతర్వాతే ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి వర్యులు లోకేశ్ తీసుకున్న నిర్ణ యాన్ని అభినందిస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ హక్కుల సమితి వ్యవస్థాపకుడు హనుమంతు తెలిపారు.

## సభ్యత్వ నమోదులో వేగం పెంచండి : పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ

### - అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో నేతలతో అబ్జర్వర్ సమావేశం
### - పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పదవులు ఉంటాయన్న లక్ష్మీనారాయణ
### - సభ్యత్వ నమోదులో ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలని సూచన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదులో వేగం పెంచాలని.. తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ పార్టీ శ్రేణులకు సూచించారు. అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, నగర కమిటీల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, మహిళా నాయకులు హాజరయ్యారు. క్లస్టర్లు, యూనిట్ల వారిగా సభ్యత్వ నమోదు వివరాలను అబ్జర్వర్ అందరి ముందు వెల్లడించారు. సభ్యత్వ నమోదులో వెనుకపడిన, తక్కువగా ఉన్న వారిని వివరాలను ప్రస్తావిస్తూ.. ఎందుకు ఇలాంటి పరిస్థితి ఉందని ఆరా తీశారు. సభ్యత్వ నమోదులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇక్కడ పార్టీ అంటే వ్యక్తులు కాదని.. మనం పని చేస్తున్నది పార్టీ కోసం, చంద్రబాబు కోసం అన్నారు. సభ్యత్వ నమోదులో పాల్గొనకుండా ఉన్న క్లస్టర్ ఇన్ ఛార్జిలు, యూనిట్ ఇన్ ఛార్జిల వివరాలను కచ్చితంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై నమ్మకంతో పైలెట్ ప్రాజెక్టుగా అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అధిష్టానం ఎంచుకుందన్నారు. అందుకే సభ్యత్వ నమోదు అన్నది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పార్టీ కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఇంకా నామినేటెడ్ పోస్టులు, మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్నారు. ఎవరూ అసంతృప్తిగా ఉండవద్దన్నారు. భవిష్యత్ లో అందరికీ పార్టీ తగిన ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అర్బన్ నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదులో అగ్ర స్థానంలో ఉండేలా అందరూ పని చేయాలని లక్ష్మీనారాయణ సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, మాజీ మేయర్ స్వరూప, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపూటి రమణ, గుర్రం నాగభూషణ, వన్నూరప్ప, టిడిపి రాష్ట్ర నాయకుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు మల్లెల దుర్గేశ్, రహమత్ బీ, టీఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, టిడిపి నాయకులు చేపల హరి, నెట్టెం బాలకృష్ణ, తమ్మినేని వేణు, డాక్టర్ లక్ష్మిప్రసాద్, టైలర్ శీన, కంఠాదేవి, ఖాసిం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - సిహెచ్ వో రామచంద్రా రెడ్డి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సి.ఎచ్.వో రామచంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవిరెడ్డి పల్లి సమీపంలో గల మోడల్ స్కూల్ ను సి.ఎచ్.వో రామచంద్రా రెడ్డి తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆరు బయట వంట చేయ రాదని ఒక గదిలో ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అనారోగ్యం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సూపర్ వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత యాకుబ్‌ను సన్మానించిన డీఈవో



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ నాయకులు రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ గ్రహీత ఎస్. మహమ్మద్ యాకుబ్ ని, జిల్లా ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ గ్రహీత మహమ్మద్ రఫీక్ ని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నర్సింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్ రాష్ట్ర కౌన్సిలర్లు వెంకటరమణ సర్దార్ వలి నాయకులు గోరంట్ల శ్రీనివాసులు కలీం సుహేల్ ఇందాదుల్ల నసురుల్ల సాధిక్ ముక్తియార్ ఆరిఫ్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నల్లమాడ, మేజర్ న్యూస్:రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మండలం లోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు మహమ్మద్ యాసిన్ కు శుక్రవారం పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు జంషీద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నే పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వకారణమన్నారు. విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేయడం తో పాటు విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనలో తదితర విషయాలలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అందించడం గర్వకారణం అన్నారు. అనేక పాఠశాలల్లో పనిచేసి విద్యాభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు కే.లక్ష్మన్న మాట్లాడుతూ కష్టపడి పని చేస్తే ప్రతి ఒక్కరికి అవకాశం లభిస్తుందని ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసినప్పుడు అవార్డులు అందుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సోమశేఖర్ ,బాలాజీ నాయక్, శ్రీనివాసులు , పోతులయ్య, సుధాకర్, ప్రతాప్, చంద్ర నాయక్, రవీంద్ర నాయక్ , మంజుల, కళావతి ,శివ, అయూబ్ భాష తదితరు ఉపాధ్యాయులు ఉన్నారు.



# అంతర్జాతీయ స్థాయికి అనంత అరటి..

- తాడిపత్రి నుంచి ముంబైకి అరటి ఉత్పత్తులతో వెళ్లే బనానా రైల్ ప్రారంభం.. ముంబై నుంచి ఇరాక్ దేశానికి షిప్ ద్వారా ఉత్పత్తుల తరలింపు
- విజయవాడ నుంచి వర్చువల్ గా పాల్గొని బనానా రైల్ ను ప్రారంభించిన వ్యవసాయ మరియు మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్ , ఏపీ. గుంటూరు హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు
- తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి బనానా రైల్ ను పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ ఏపీఈడీఏ జనరల్ మేనేజర్ వినీత సుధన్షు,

**తాడిపత్రి మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ స్థాయికి అనంతపురం జిల్లా అరటి ఉత్పత్తులు చేరుతున్నాయి. తాడిపత్రి రైల్వే స్టేషన్ లో శుక్రవారం తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబైకి అరటి ఉత్పత్తులతో వెళ్లే బనానా రైల్ ను ప్రారంభించడం జరిగింది. ముంబై నుంచి షిప్ ద్వారా ఇరాక్ దేశానికి అరటి ఉత్పత్తులు వెళ్లనున్నాయి. విజయవాడ నుంచి వర్చువల్ గా పాల్గొని బనానా రైల్ ను వ్యవసాయ మరియు మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్ ఐఏఎస్, ఏపీ. గుంటూరు హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు ఐఏఎస్, తదితరులు ప్రారంభించారు. అనంతరం తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి బనానా రైల్ ను పచ్చ జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ ఏపీఈడీఏ జనరల్ మేనేజర్ వినీత సుధన్షు, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్/సీనియర్ జనరల్ మేనేజర్ అనిత బారిక్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా వర్చువల్ గా పాల్గొన్న వ్యవసాయ మరియు మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.రాజశేఖర్ ఐఏఎస్ మాట్లాడుతూ 2003లో తాను అనంతపురం జిల్లా కలెక్టర్ గా పని చేసిన సమయంలో ఎడారి అభివృద్ధికి ప్రణాళిక అమలు చేసేవారమని, 23 సంవత్సరాలు కాలంలో జిల్లాను ఫ్రూట్ హబ్ గా మార్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు, అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంత జిల్లా నుంచి బనానా రైలు ప్రారంభించడం ఒక మైల్ స్టోన్ వంటిదని, ఇది చాలా శుభ సందర్భం అన్నారు. జిల్లాలో తొమ్మిది రకాల పండ్లు పండించడం జరుగుతుందని, జిల్లాలో పండించే మస్క్ మిలన్ ఎంతో రుచికరంగా ఉంటుందన్నారు. జిల్లా నుంచి పండించే ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయికి చేరుకోవాలని, ఇందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంత జిల్లా అరటిని దేశంలోనే కాదు ప్రపంచంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. అరటి ఉత్పత్తులకు మంచి లాభాలు రావాలంటే ఎగుమతి నాణ్యత రావాలని, దీంతో రైతులకు మంచి దిగుబడితోపాటు మంచి ధర కూడా వస్తుందనే ఆలోచనతో 2016 లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో ఆలోచించి రైతులకు అనేక సదుపాయాలు కల్పించారన్నారు. ఇప్పుడు ఫలితాలు కనిపిస్తూ 1,00,000 టన్నులు ఎగుమతి చేసే స్థాయికి జిల్లా చేరుకోవడం జరిగిందని, ఇది సీఎం ముందు చూపుతోనే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో 25 నుంచి 30 శాతం వరకు అరటి ఉత్పత్తిలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవాలన్నారు. వచ్చే ఏడాది అరటి ఉత్పత్తుల ఎగుపతిని మరింత పెంచి అనంతపురం జిల్లాకు గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు జిల్లా అధికారులు సహకారం అందించాలని, తమ వంతు సహకారం అందిస్తామన్నారు. పార్లమెంట్లో కూడా జిల్లా నుంచి కిసాన్ రైలు ఏర్పాటు చేసే అంశంపై మాట్లాడడం జరిగిందని, కిసాన్ రైల్వే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అరటి ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి ఎగుమతి చేయడం వల్ల 10 - 15 రూపాయల అధిక ధర రైతులకు వస్తుందన్నారు.




- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను వివిధ ఉద్యాన పంటల ఉత్పత్తికి కేంద్రంగా పరిగణించవచ్చన్నారు. జిల్లాకు ప్రత్యేకమైన వాతావరణ పరిస్థితులు మరియు సామర్థ్యాలు ఉన్నాయని, ఇవి ఏడాది పొడవునా వివిధ ఉద్యాన పంటల సాగుకు అనుమతిస్తాయని, ఇది నాణ్యమైన మరియు రుచికరమైన పండ్లను ఉత్పత్తి చేయడానికి ప్రసిద్ధి చెందిందన్నారు. జిల్లాలో తక్కువ వర్షపాతం మరియు వాతావరణంలో తేమ తక్కువగా ఉంటుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉద్యాన పంటలు దాదాపు 1,04,021 హెక్టార్లలో సాగవుతున్నాయని, దాదాపు 25.95 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ పండ్ల దిగుబడిని అందిస్తోందన్నారు. అరటి, మామిడి, దానిమ్మ, సపోటా, బొప్పాయి, జామ, సీతాఫలం మరియు పుచ్చకాయ వంటి ప్రధాన పంటలకు దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో గణనీయమైన డిమాండ్, ప్రజాదరణ మరియు ప్రీమియం ధరలు ఉన్నాయన్నారు. తక్కువ వర్షపాతం, భూగర్భజలాలు పడిపోవడం వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఉద్యానవన శాఖ, సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను ఏకీకృతం చేయడంతో, అనంతపురంలోని రైతులు మంచి దిగుబడులు మరియు ఆదాయాన్ని సాధించేలా చేసిందని, జిల్లాకు ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనే బిరుదును సంపాదించిపెట్టిందన్నారు. అరటిపండు ఎగుమతుల కోసం జనవరి 2020లో కిసాన్ రైల్ ప్రారంభించడం జరిగిందన్నారు. తదనంతరం దాదాపు 15 మంది ఎగుమతిదారులు దేశాయ్,ఐ. న్.ఐ , దేహత్, మిస్టర్ బనానా, సహ్యాద్రి, వండర్ బెర్రీ, వైటల్, వె గ్రో, ట్రైడెంట్, బాందన్ మొదలైనవి, అనంతపురం నుండి ఈ ఎగుమతి కార్యకలాపాల్లోకి ప్రవేశించాయన్నారు. ఇతర దేశాలకు సగటున ప్రతి సంవత్సరం 70 వేల మెట్రిక్ టన్నుల ఎగుమతి చేయబడతాయన్నారు. గత ఆరు సంవత్సరాలుగా, ఉత్పాదకత మరియు పండ్ల నాణ్యతను పెంచడానికి అనేక రైతు శిక్షణా కార్యక్రమాలు మరియు పండ్ల సంరక్షణ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయని, ఫలితంగా, ఉత్పాదకత హెక్టారుకు 58 మెట్రిక్ టన్ను నుండి 68 మెట్రిక్ టన్నుకి పెరిగిందన్నారు. జిల్లాకు చెందిన అరటికి ఇతర దేశాల్లో



అధిక డిమాండ్ ఉందని, రైతులకు ప్రీమియం ధరలను అందిస్తోందన్నారు. జిల్లాలో అరటి సాగు విస్తీర్ణం 10,496 హెక్టార్లు ఉందని, 8.31 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందని, సుమారు 5,250 మంది రైతులు అరటి సాగు చేస్తున్నారనన్నారు. ఈరోజు బనానా రైలు ప్రారంభించడం చాలా సంతోషించేదగ్గ విషయమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రతనాలసీమ అని, బనానా రైల్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తాడిపత్రి ప్రాంతం నుంచి విస్తృతంగా అరటి పంట సాగు జరుగుతోందని, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పంటను కొనుగోలు చేయడం వల్ల రైతులకు మంచి ధర వస్తుందన్నారు. ఎగుమతి చేయడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వారికి సకాలంలో డబ్బులు అందించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, న్యూఢిల్లీ ఏపీఈడీఏ జనరల్ మేనేజర్, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్/సీనియర్ జనరల్ మేనేజర్, జాయింట్ కలెక్టర్ లను తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.లి

- ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ఇంపెక్స్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అనిష్ అగర్వాల్, ఆర్డీఓ కేశవనాయుడు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఎడి ఫిరోజ్ ఖాన్, తాడిపత్రి రైల్వే స్టేషన్ మేనేజర్ అనిల్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ హనూప్ కుమార్, ఆయా శాఖల అధికారులు, రైతులు, శ్రీకృష్ణ కంపెనీ సిబ్బంది, పాల్గొన్నారు.






# పాఠశాలలో యథావిధిగా పనిగంటలు నిర్వహించాలి..

## - హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాఠశాలలోని పనివేళలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెట్టడం వలన రాష్ట్రంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతారని, పాఠశాలల పనివేళలను యథావిధిగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి పత్రికాముఖంగా విన్నవించారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రెండు, మూడు కిలోమీటర్ల దూరం నుండి పాఠశాలకు వస్తారని కావున వారికి తీవ్ర మానసిక వేదన, శారీరకంగా, భౌద్ధికంగా అలసిపోతారని ముఖ్యంగా ఉన్నత పాఠశాలలోని బాలికల కు చాలా ఇబ్బంది పడతారు. ఉదయం రావడానికి సాయంత్రం 5 గంటలకు వెళ్ళడానికి అభద్రతా భావానికి గురవుతారన్నారు. సేఫ్టీ కూడ తక్కువగా వుంటుందని కావున రాష్ట్రంలోని పాఠశాలలోని పనివేళలు ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు యథావిధిగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఎస్. గైబువల్లి కోరారు. మనదేశంలో అక్షరాస్యత అంటేనే గుర్తుకొచ్చే రాష్ట్రం కేరళ అక్కడ పాఠశాలల పనివేళలు ఉదయం 10 గంటల నుండిసాయంత్రం 4 గంటల వరకు వుంటాయి, విరామం 1 గంట వుంటుంది అంటే వారికి పనిగంటలు కేవలం 5 గంటలే.అంతేకాకుండ ప్రతి శనివారం సెలవు వుంటుంది. కేరళ రాష్ట్రంతో పోల్చుకుంటే 9 గంటల నుండి 4 గంటలైన, విరామం 1 గంట వెళ్ళిపోయిన పాత విధానంలోనైన 6 గంటలు పని గంటలవుతుంది. సాయంత్రం 5 గంటల వరకుఅయితే రెండు గంటలు కేరళ పాఠశాల కంటే పనివేళలు ఎక్కువైతాయి. 1 గంట పాఠశాల సమయం పొడిగించడంవలన విద్యార్థులకు, ఉపాధ్యాయుల కు ఎటువంటి లాభం వుండదు అనవసరపు మానసిక వేదన తప్ప అన్నారు.ఉపాధ్యాయులు ఎన్నో ఆశలతో తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటువేసి కనివిని ఎరుగని మెజార్టీతో గెలిపించుకున్నారని, కావున పని గంటల వేళలు యధావిధంగా వుండే విధంగా ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నార లోకేశ్ విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారిచేయాలని ఎస్. గైబువల్లి కోరారు.

# సిపిఎం భూ ఆక్రమణ.. అమాయక పేదలతో లక్షల రూపాయలు వసూళ్ల దందా..?



హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని కొల్లకుంట వద్ద ప్రభుత్వ భూమిపై కన్నేసిన సిపిఎం పార్టీ నాయకులు దాదాపు 8 ఎకరాల ప్రభుత్వంలో రాత్రికి రాత్రి సిపిఎం ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇస్తామంటూ రాత్రికి రాత్రే ప్రభుత్వం భూమిని ఆక్రమించుకొని గుడిసెలు వేసుకుని ఉన్నారు.అయితే ఇదంతా ఒక ఎత్తైతే పేదలకు ఇంటి పట్టాలిస్తామంటూ నమ్మపలికి వారి నుండి 5000 నుంచి 10000 రూపాయలు సిపిఎం నాయకులు వసూలు చేశారని ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. సిపిఎం నాయకులకు ఇంటి పట్టాలు ఇస్తారన్న ఆశతో దాదాపు వందలాది మందికి పైగా అక్కడ గుడిసెలు వేసుకున్నట్లు తెలుస్తుంది.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదు అని ఉద్దేశంతో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేదలందరికీ పక్క ఎన్టీఆర్ గృహాలను నిర్మించే విధంగా ఇప్పటికే నియోజకవర్గ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే గతంలోనే ప్రజా అవసరాల కోసం కొల్లకుంట వద్ద ప్రభుత్వ భూమిని ఆర్డిఓ న్యాయస్థానంలో మా భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని అందులో విద్యుత్ సబ్ స్టేషన్ కు 50 సెంట్ల భూమిని ఇచ్చి మిగిలిన కొంత భూమిలో నిరుపేదలకు ఇల్లు స్థలాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మించాలని ఎమ్మెల్యే బాలయ్య నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా సిపిఎం పార్టీ నాయకులు అక్రమలకు పాల్పడుతూ ధనార్జనే ధ్యేయంగా ఎంచుకొని నిరుపేదల పేరుతో భూ పోరాటం చేస్తామంటూ లక్షలాది రూపాయలు వసూలు చేయడం పట్ల స్థానిక ప్రజల్లో తీవ్ర విమర్శలకు కారకులయ్యారని తెలుస్తోంది అంతేకాకుండా అమాయక ప్రజలను మోసం చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్న సిపిఎం నాయకులపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలయ్య దృష్టికి స్థానిక ప్రజలు తీసుకెళ్లినట్లు సమాచారం.ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతూ ఉంటే సంబంధిత అధికారులు చూచి చూడు నట్లుగా వ్యవహరించడం పట్ల తీవ్ర విమర్శలు కు దారితీసింది ఇప్పటికే ఈ విషయం బాలకృష్ణ దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే బాలయ్య సానుకూలంగా స్పందించి గతంలోనే ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసేందుకే ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనంలో ఉందని ఎమ్మెల్యే బాలయ్య అధికారులకు సూచించినట్లు టిడిపి వర్గాల ద్వారా తెలుస్తుంది ఏదేమైనాప్పటికీ ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరి చేసి గత నందమూరి తారక రామారావు హయాంలో వేలాది ఇండ్లు నిరుపేదలకు కట్టించిన ఘనత ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగానే బాలయ్య యోచిస్తూ న్నట్లు తెలుస్తుంది బాలయ్య సారథ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



### కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం సద్గురువలి స్వామి ఆశ్రమంలో

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అనంతపురం హెచ్ ఎల్ సి కాలనీ సద్గురు వలి స్వామి ఆశ్రమంలో వెలసిన శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహించగా మహా మంగళహారతి అనంతరం ఉసిరి చెట్టు కింద వనభోజనాలను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు మహాలక్ష్మి అమ్మవారి కృపనకు పాత్రులయ్యారు.

# సహజ వాయువు పైప్ లైన్ ధ్వంసం చేస్తే చర్యలు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపూర్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి సమీపంలో, సాయిబాబా మందిరం వెనుక వైపు, ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ ద్వారా వేయబడిన సహజ వాయువు పైపైన్ ఇటీవల డ్రైనేజీ పైప్లాన్ ను అమర్చడానికి ప్రయత్నిస్తున్న ఇంటి యజమాని నిర్వహించిన తవ్వకాల కారణంగా పాడు చేయబడింది. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఐపీసీ సెక్షన్ 285 మరియు 336 కింద ఈ తరహా అనధికార నష్టాలకు 3 సంవత్సరాల జైలు శిక్ష, 25 కోట్ల వరకు జరిమానా విధించబడుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. హిందూపూర్ మునిసిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్కు అధీకృత సంస్థ అయిన ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ 32 ఎం ఎం డెన్సిటీ పాలిథిలిన్ సహజ వాయువు పైప్లాన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. పైప్లాన్లో జరిగిన నష్టాన్ని కంపెనీ త్వరగా పునరుద్ధరించింది. ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా చూసింది. ప్రభుత్వ చట్టం ప్రకారం, తృతీయ పక్షం తవ్వకం పనులను ప్రారంభించాలనుకుంటే, వారు డయల్ బిఫోర్ యు డిగ్ కాంటాక్ట్ నంబర్ 1800 2022 999 ద్వారా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లేదా సిటీ మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని కోరారు.

# అన్న సమర్పణ మహా పుణ్యం..

## నిత్య సురభి ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మల మురళి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్టు సభ్యులు మా తమ్ముడు తిరుపతి నాయుడు వారి సతీమణి శాంతి ప్రియ వారి కుమార్తె చిరంజీవి దియాన్సి ప్రథమ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమము ఏర్పాటు చేసామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హరిప్రియా, జయలక్ష్మి, సందీప్, శశాంక్, జశ్విన్, గంగోత్రి, సుబ్రహ్మణ్యం, ఓబుళపతి రవికుమార్, నల్లప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు,రేపు అనంత అర్బన్‌లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర,జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు అనంతపురము అర్బన్ నియోజకవర్గం (153)లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నేడు,రేపు (శని,ఆదివారాల్లో) ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సహాయ ఓటరు నమోదు అధికారి, తహశీల్దార్ హరికుమర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బూత్ లెవల్ ఆఫీసర్లు కచ్చితంగా అందుబాటులో ఉండి అర్హులైన వారి నుండి ఓటరు నమోదుకు (ఫారం-6), తొలింగిపుకు (ఫారం-7),మార్పు సవరణకు (ఫారం-8) ధరఖాస్తులను స్వీకరించాలని ఆయన తెలియజేశారు. రెండు రోజుల ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా 18,19 సంవత్సరాలు నిండిన ఓటర్లు, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు తమ ఓటు నమోదుకు కోసం సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించాలని సహాయ ఓటరు నమోదు అధికారి హరికుమర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులు దుర్మరణం

ముదిగుబ్బ మేజర్ న్యూస్ : మండలం లోని నాగారెడ్డిపల్లి వద్ద అనంతపురం- చెన్నై జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలు దుర్మరణం చెందారు. నాగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలైన గంగన్న, నరసమ్మ లు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రయాణికులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పట్నం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు పేర్కొన్నారు.



